నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
గురువారం | ఆగస్టు 22. 2024 | www.navatelangana.com

ఘనంగా పోచమ్మ బోనాలు



నవతెలంగాణ బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో శ్రావణమాసం పురస్కరించుకొని బుధవారం పోచమ్మ బోనాలు గ్రామ పెద్దల సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గతంలో సర్పంచులు ఉండగా బోనాల సంగతి మంచి చెడ్డలు చూసుకునేవారు. నేడు సర్పంచులు లేకపోవడంతో గ్రామ పెద్దలు ఈ వ్యవహారాన్ని చందాల రూపంలో వేసుకొని బోనాలు నిర్వహించారు. గ్రామ పెద్దలు గుమ్మల్ల వెంకటేశ్వర రెడ్డి గుడిసెలయాదయ్య. పిశ్రీనివాసరావు.ి వెంకటాచారి ,తిరుపతి,ఆచారి, బి. యాదగిరి గౌడ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థులకు బూట్లు పంపిణీ



బాలానగర్ :నవాబ్‌పేట్ మండలంలోని కారుకొండ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలోని అధ్యాపకులు బోధించిన బోధనను సక్రమంగా అభ్యసించి క్రమశిక్షణతో ఉండాలన్నారు. గత సంవత్సరం నవాబ్ పేట్ ఫతేపూర్ మైసమ్మ దేవాలయం నుంచి పాదయాత్ర ప్రారంభించి వివిధ గ్రామాల మీదుగా పాదయాత్ర గా వెళ్తుంటే మార్గం మధ్యలో స్కూల్ విద్యార్థులు చెప్పులు లేకుండా నడుచుకుంటూ వస్తుంటే బాధగా అనిపించిందన్నారు. వెంటనే ఆలోచించి నా సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నా కుమారుడు వేసుకునే బూట్లు కానుకగా ఇవ్వాలని నిర్ణయించుకున్నానని అన్నారు. ఈ విద్యా సంవత్సరం జరిగే పది తరగతి పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు.

పేరు మహిళా సంఘాలది..

నిర్వహణ దళారులది ?

- పెట్రేగిపోతున్న రైతుబజారుల్లో ఆగడాలు
- నిబంధనులకు విరుద్ధంగా కూరగాయల అమ్మకాలు
- నిలదీస్తే... డాడులకు పాల్పడుతున్న దళారులు
- అధికారులు చెప్పినా.. బేఖాతర్
- వినియోగ దారులకు కుచ్చుటోపి

రైతు బజారులో కూరగాయల అమ్మకాలు మూర్ఖ్ రాజాను తలపిస్తున్నాయి. మనకు కూరగాయల మార్కెట్‌లో అంతా పారదర్శకంగా అమ్మకాలు జరుగుతున్నట్లు కనిపిస్తోంది. కాని అక్కడ కూరగాయలు కొనుగోలు చేస్తున్న వినియోగ దారులను పలకరిస్తే... మనకు అసలు విషయం బయటపడుతాయి. పేరు మహిళా సంఘాలది రైతు బజారులో నిర్వహణ మొత్తం దళారీ వ్యాపారులది అన్న చందంగా సాగుతోంది అక్కడ రైతు బజారుల తీరు. స్థానికేతరులు, దళారుల చేసే ఆగడాలు రైతు బజారుల్లో పెచ్చురిల్లిపోతున్నాయి. అధిక ధరలను ప్రశ్నించిన వారిపై దాడులకు సైతం పాల్పడుతూ.. రైతు బజారుల్లో మాఫియా దిందాకు పాల్పడుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా దేశీటిక్యాలకు చెందిన శేఖర్‌గౌడ్, చందుబట్ల గ్రామానికి చెందదిన బాలగౌడ్‌లు అధిక ధరలు, దళారీ వ్యాపారులను నియంత్రించాలని అధికారులకు దరఖాస్తులు చేసుకున్నా.. అక్కడ ఆగడాలు ఆగడం లేదు.





నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహిళలకు ఉపాధి కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం రైతు బజారులలో కూరగాయల వ్యాపారాలను మహిళా సంఘాలకు ప్రాధాన్యత కల్పించారు. అయితే ఇక్కడ పేరు మహిళలది అయినా.. రైతు బజారుల్లో దళారులే కూర గాయలను అమ్ముతుండటం విశేషం. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని రైతు బజారులో మొత్తం 8 దుణానాలు ఉన్నాయి. ఇందులో 9 మంది దళారులు అనర్హులే ఉన్నారు.ఇక నారాయణపేట జిల్లా కేంద్రంలో ఇక్కడ రైతులు ఎవ్వరూ లేరు. నాయకుల చొరతతో గతంలో 48 మంది దళారులే దుకానాలను దక్కించుకున్నారు. ఇక మహబూబ్‌నగర్‌లోని రైతుబజారులో 342 మంది రైతులు ఉండగా అందులో 12 మంది దలారీలు కూరగాయలు కొని అమ్మకాలు చేస్తున్నారు. ఇక వనపర్తిలో రూ.10 కోట్లు కోట్లు ఖర్చు చేసి సమీకృత కూరగాయల మార్కెట్‌ను నిర్మించారు. ఎన్నికలకు ముందు ప్రారంబించారు తప్ప దుఖానాలను మహిళా సంఘాలకు అప్పచెప్పలేదు. గద్వాలలో రైతు బజారు నిర్మాణం జరగలేదు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని రైతు బజారులో జరుగుతున్న ఆగడాలను వినియోగ దారులను దడ పుట్టిస్తున్నాయి. రైతు బజారుకి మహిళలు కాదు పురుషులు వెల్లాలంటేనే బయప డుతున్నారు. పైన బ్లాక్ బోర్డుపై ధరలను సూచించే పట్టిక ఉంటుంది. కాని అవి ఎక్కడా అమలు కావు. ఎందుకు ఇలా అని ప్రశ్నిస్తే... మా మార్కెట్ మాఇష్టం అంటూ చెలరేగిపోతారు. ఒక షాపు దగ్గర నిలబడి అక్కడ ధర కుదురక పోయినా... సరుకు బాగా లేపోకయినా... వేరొకరి షాపుకు వెలితే దాడులు సైతం చేస్తారు. ఇక్కడ ప్రభుత్వ నిబందనుల బేఖాతర్ చేస్తారు. ముఖ్యంగా దళారీ వ్యాపారులు కూరగాయలు కొనుగోలు మొదలుకొని అమ్మకం దాక చేసే అక్రమాలకు నియంత్రణ చేసే వారు కరువయ్యారు. ఇక్కడ లోపల షెడ్డులో 8 స్టాల్‌లు ఉన్నాయి. 9 మంది దళారీ వ్యాపారులు అమ్మకాలు చేస్తున్నారు.15 మంది ఆకుకూరలు అమ్ముతారు. ఇద్దరు అల్లంఎల్లిగడ్డ, 3గురు ఉల్లిగడ్డ అమ్ముతారు. నిబందనల మేరకు వీరంతా మహిళా సంఘాలకు చెందిన వారే ఉండాలి. ఇంకా 47 షెటర్లు ఉన్నాయి. వీటిని టెండరు వేసి దుఖానదారులను ఎంపిక చేశారు. ముఖ్యంగా షెడ్డులో ఉన్న వారిలో ఇద్దరు మహిళా సంఘాలకు చెందిన వారు కాదు. ఇక్కడ కూడా దళారులే అమ్మకాలు చేస్తున్నారు. రైతు సంఘాల పేరుతో అనుమతులు తీసుకొని వారి భర్తలు పెత్తనం చెలాయిస్తూ... ఆగడాలకు పాల్పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గాంధిజీ మహిళా సంఘం, అంబేద్కర్, నర్మద, అఖిలందేశ్వరీ, శ్రీసాయి , హరినందిని, విజయలక్ష్మి సాయితేజ, శిర్డిసాయి తధితర సంఘాల వారు ఇక్కడ కూరగాయలు అమ్ముతున్నారు. ఇక దుఖానాలను మాత్రం షేక్ నవీద్, అహ్మద్, మోహిన్, మహేష్, మోహన్‌గౌడ్, బాలీశ్వరయ్య, రాధ, వినోద్‌కుమార్, నసీరుద్దీన్, రమేష్, కృష్ణవేణి,రామ్మోహన్, సునిల్ కుమార్ తదితరులు టెండరు ద్వారా దుఖనాలను చేక్కించుకున్నారు.

పెరిగిపోతున్న ఆగడాలు

రైతు బజారుల్లో మహిళా సంఘాల పేరుతో కొంత మంది దుఖానాలు తీసుకొన్నారు. వీటిని దళారులు నిర్వహిస్తున్నారు. టమాట కిలో రూ. 100 లు ఉంటే రైతు బజారులో రూ. 120 లు దాక అమ్ముతున్నారు. ఇదేంటి ప్రశ్నిస్తే.. దాడులకు సైతం పాల్పడుతున్నారు.బయటి దళారులను నియంత్రించి వినియోగ దారులకు రైతులకు న్యాయం చేయాలని పలు పార్టీలు, ప్రజా సంఘాల వారు కోరుతున్నారు.

ఆగడాలను నియంత్రిస్తాం.

ఇటీవలనే కొందరు మాకు పిర్యాదు చేశారు. అధిక ధరలకు అమ్ముతున్నారని, వినియోగ దారులపై దాడులకు సైతం పాల్పడుతున్నారని తెలిసింది మేము వెంటనే స్పందించి నియంత్రించేందుకు ప్రయత్నించాం. ఎవరికైనా అసౌకర్యం కల్గితే వెంటనే పిర్యాదు చేయడం ద్వారా న్యాయం పొందాలని కోరుతున్నాం.

బాలమణి, ఎడి,వ్యవసాయ మార్కెట్ నాగర్‌కర్నూల్

రైతు బజారులో మహిళా సంఘాల వారికే దుఖానాలు ఇవ్వాలి

ఉమ్మడి జిల్లా కేంద్రాలలోని రైతు బజారులో దళారులు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. వీరిని నియంత్రించాలి.నిజమైన రైతులకే రైతు బజారులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా దళారీల ఆగడాలు కట్టడి చేయాలి. వినియోగ దారులు, మహిళలను సైతం దాడులు చేయడం పరిపాటిగా మారింది. రైతు బజారులో అధికారులు నిర్ణయించిన ధరలకే అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి.

కందిగొండ గీత, ఐద్వా రాష్ట్ర నాయకులు, నాగర్‌కర్నూల్

నూతన గ్రామపంచాయతీ భవనంలో మందుబాబులకు అడ్డా



నవతెలంగాణ- బాలానగర్

నూతన గ్రామపంచాయతీ భవనం ప్రభుత్వం నిర్ణయిస్తుంది మందుబాబులకుఅడ్డాగా మారింది. బర్తడేలు, పెండ్లిల్లు చేసుకుంటున్నవారికి బంధువులు, యువకులు పంచాయతీ భవనంలోనే జరుగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో ఊరు బయట నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రభుత్వం నిర్మింస్తున్నారు.. నిధులు లేకపోవడంతో అర్ధాంతంగా అగింది. ఈ నూతన భవనంలో గ్రామానికి చెందిన యువకులు మద్యం సేవించడానికి అడ్డాగా మారింది.సర్పంచులు లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోకపోవడంతో ఇదేవిధంగా ప్రతి గ్రామంలో నిర్మిస్తున్న పంచాయతీ భవనాలలో మందుబాబులకు అండగా మారిందని గ్రామస్తులు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు ప్రస్తుతం డోర్లు అమర్చితే ఇలాంటి సంఘటనలు జరగాయని గ్రామ పెద్దలు అంటున్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ స్పందించి పంచాయతీ భవనానికి డోర్లు అమర్చాలని స్థానికులు కోరారు.

సొంత డబ్బులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని ఉమ్మడి దొండ్లపల్లి పరిధిలోని కుత్నేపల్లి గ్రామపంచాయతీ పరిది. లోని బోడగుట్టతండలో 120మీటర్ల సీసీ రోడ్డును తన సొంత ఖర్చులతో చేపడుతున్న పనులను బుధవారం బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి,మాజీసర్పంచ్లతో కలిసి పను లను ప్రారంభించారు. అనం తరం మాజీ సర్పంచ్ సేవ్యానాయక్ గారు మాట్లాడుతూ ఉమ్మడి దొండ్లపల్లి పరిధిలోని గ్రామపంచాయతీలకు సరిపడా నిధులు లేనందున తండాలో సీసీ రోడ్డు లేక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను సేవ్యానాయక్ అభిమన్యు రెడ్డి దృష్టికి తీసుకోచ్చారు. అభిమన్యు రెడ్డి వెంటనే స్పందించి ప్రజా సౌకర్యం కోసం తన సొంత డబ్బులతో సీసీ రోడ్డు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పేద ప్రజలకు నిత్యము అండగా ఉంటున్న అభిమన్యు రెడ్డికికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సేవ్యానాయక్, రాఘవపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, అభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, తీర్మాలపూర్ ఉపసర్పంచ్ శంకర్ నాయక్, యూత్ వింగ్ మండల్ అధ్యక్షులు బంగారి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలో రాజాపూర్ ఉన్నత పాఠశాల ప్రతిభ



నవతెలంగాణ -రాజాపూర్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటాక్ హెరిటేజ్ మహబూబ్ నగర్ వారు మండల స్థాయి క్విజ్ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ పోటీలను పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు సరళ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఉన్న పలు పాఠశాలలో చదువుతున్న 7వ తరగతి నుండి 10వ తరగతి గల విద్యార్థులకు నిర్వహించారు.మొదటి బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు బుదీ ఓం కుమారి, స్పందన మొదటి స్థానంలో నిలిచారు. అదే విధంగా వరుసగా 9వ తరగతి,8వ తరగతి,7వ తరగతి మొదటి బహుమతులు జిల్లా పరిషత్ పాఠశాల రాజాపూర్ విద్యార్థులు సాధించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావ్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులుశ్రీనివాస్ రావ్,హెరిటేజ్ ఇంచార్జ్ చంద్రకళ, వెంకటలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులు సరళ,శ్రీనివాస్,సంజీవ్ రెడ్డి ,సరోజ మరియు ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంక్షలు లేకుండా రైతురుణమాఫీ చేయాలి.

నవతెలంగాణ-గండీడ్

ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్ అన్నారు. ప్రెసిడెంట్ కేటీఆర్,పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అన్నారు పిలుపుమేరకు దేశాయిపల్లిగేట్ ఎక్స్ రోడ్ వద్ద బుధవారం పెద్ద ఎత్తున ధర్నా చేశారు. కార్యక్రమంలో మాజీజడ్పీటీసీ,మాజీ ఎంపీపీ,ఎంపీటీసీలు, ఉమ్మడి గండీడ్ మండల మాజీ సర్పంచులు,కార్యకర్తలు పార్టీ నాయకులు రైతులు ప్రజలు ఉన్నారు.

మోడి చేతిలో రిమోట్ మారిన సుప్రీంకోర్టు

- అగ్రకుల వ్యతిరేకులు ఇచ్చిన తీర్పు అప్రజాస్వామికం
- ఆర్ఎస్ఎస్, బీజేపీ బావజాలానికి పరాకాష్ట

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

మోడి చేతిలో కీలుబొమ్మగా మారిన సుప్రీంకోర్టు తీర్పు పారదర్శకంగా లేదు. అగ్రకుల వ్యతిరేకులు ఇచ్చిన తీర్పు అప్ర జాస్వామికమని మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ మాల మాడు రాష్ట్ర అధ్యక్షులు మంత్రి నరసింహయ్య మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు కంచిమీ లక్ష్మణ్ మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ బ్యాగరీ వెంకటస్వామి తెలంగాణ మాల మహానాడు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మంత్రి చెన్నకేశవులు జాతీయ మాల మహానాడు అధ్యక్షులు కానుగడ్డ యాదయ్య డబ్బా రాములు అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాల సంఘాల ఆధ్వర్యంలో గంటసేపు రస్త రోకో చేశారు. దీనివలన ట్రాఫిక్ అంత నిలిచిపోవడం వల్ల టూ టౌన్ సీఐ ఆధ్వర్యంలో మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ మాలమాడు రాష్ట్ర అధ్యక్షులు మంత్రి నరసింహయ్య మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు కంచిమీ లక్ష్మణ్ మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ బ్యాగరీ వెంకటస్వామి తెలంగాణ మాల మహానాడు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మంత్రి చెన్నకేశవులు జాతీయ మాల మహానాడు అధ్యక్షులు కానుగడ్డ యాదయ్య డబ్బా రాములు మాల సంఘాల ప్రతినిధులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ బీజేపీ బావజాలంలో బాగమే సుప్రీం కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా జరిగిన బంద్ జిల్లా వ్యాప్తంగా విజయవంతం అయ్యిందన్నారు. తెలంగాణ రాష్ట్రం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఈనెల ఆగస్టు ఒకటో తేదీన రాష్ట్ర ప్రభుత్వాలే ఎస్సీ లో వర్గీకరణ ఊప వర్గీకరణ చేసుకోవచ్చని పేపర్ మోడీ ప్రభుత్వం చేతిలో రిమోట్ గా ఉన్న సుప్రీంకోర్టు ఏడు మంది బెంచి ఆర్ఎస్ఎస్ బిజెపి అగ్రకుల న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యాసంస్థలు వ్యాపార సంస్థలు బందు చేయించామన్నారు.కార్యక్రమంలో పత్తి యాదయ్య మంత్రి వెంకట్రాములు ఆర్ ఆంజనేయులు. మాల సంఘాల తాలూకా అధ్యక్షులు మండల అధ్యక్షులు తధితరులు పాల్గొన్నారు.

టూరిజం అభివృద్ధికి అన్ని సౌకర్యాలు కల్పిస్తా

- పిల్లల మర్రి,వృక్షానికి ప్రారంభించిన మంత్రి జూపల్లి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో టూరిజం అభివృద్ధికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఈ రోజు నుండి, ప్రఖ్యాత పిల్లలమర్రి వృక్షం బుధవారం నుండి ప్రజలు సందర్శించాలని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ,దేవరకద్ర ఎమ్మెల్యే జై మధుసూదన్ రెడ్డితో కలిసి పిల్లల మరి వృక్షాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల మర్రి వృక్షాన్ని ప్రారంభించి ప్రజలకు అందు బాటులోకి తెచ్చిన వారు వెల్లడించారు. పాశ్చాత్య దేశాల మాదిరిగానే రాష్ట్రంలో టూరిజాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు.రాష్ట్రంలో టూరిజం తో పాటు అన్ని రంగాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. తూర్పు మధ్య ఆసియా దేశాలకి మించిన పర్యాటక ప్రాంతాలు మనదేశంలో,ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి ఏ వాటి అన్నిటిపై విస్తృత ప్రచారం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని టూరిజం కేంద్రాలలో పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తాం తెలిపారు.టూరిజంకు మార్కెట్ కల్పించనున్నాం ఏ యాంత్రిక జీవనంలో టూరిజం వల్ల వినోదం కలుగుతుందన్నారు. మహబూబ్నగర్ జిల్లా టూరిజం అభివృద్ధికి తక్షణమే 5 కోట్ల రూపాయలను ప్రకటించారు.ఆసియా ఖండంలోనే అత్యంత పేరు ప్రఖ్యాతలుగాంచిన పిల్లల మర్రి చెట్టును పర్యటకులకు ఈరోజు నుండి అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లాలో టూరిజం సర్క్యూట్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా నల్లమల అభయారణ్యం, మల్లెల తీర్థం, సోమశిల ,సరళసాగర్, కోయిల్ సాగర్ తో పాటు, ఎన్నో పర్యాటక ప్రాంతాలు ఉన్నట్లు వారు వెల్లడించారు.వీటన్నిటిని కలుపుతూ ఏర్పాటు టూరిజం సర్క్యూట్ చేయనున్నట్లు వారి వెల్లడించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 150 కిలోమీటర్ల నిడివి గల కృష్ణానది తెలిపారు. కృష్ణ బ్యాక్ వాటర్ లో వాటర్ స్పోర్ట్స్, బోటింగ్ ఏర్పాటు రామప్ప పాండవుల గుట్ట, గోల్కొండ వంటి ఎన్నో పర్యాటక, చారిత్రక ప్రదేశాలు చూడాల్సినవి ఉన్నాయి ప్రతి ఒక్కరు నెలలో కనీసం ఒక్కసారైనా ఉపశమనం పొందేందుకు పర్యాటక ప్రాంతాలు సందర్శించాలన్నారు. రాష్ట్రంలో టెంపుల్ టూరిజం తో పాటు, ఎకో టూరిజం అభివృద్ధి చేస్తాం ఏ ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంలో టూరి జం అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నారు.మహబూబ్నగర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, పర్యాటక శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ ఆపాలని రైతు ఆత్మహత్యయత్నం

నవతెలంగాణ -మహమ్మదాబాద్



భూమి రిజిస్ట్రేషన్ ఆపాలంటూ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. బాధి తుడు నరసింహారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. .తన అత్తగా రైన అంజి లమ్మ. యొక్క పట్ట భూమిని ఇతరులకు అమ్మి రిజిస్ట్రేషన్ చేసిస్తూదని, జిస్ట్రేషన్ ఆపాలంటూ బుధవారం. తహసీల్దార్ కార్యాల యంలో తహసీ ల్దార్ ముందే పెట్రోల్ పోసు కొని ఆత్మహత్య ప్రయ త్నానికి ప్రయ త్నించాడు. మండల పరిధి లోని వెంకట్ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన నాగి రెడ్డి అంజిలమ్మకు,ఒకే కూతురు రాఘవేంద్రమ్మ ఉండడంతో కొన్ని సంవత్సరాల క్రితం నరసింహారెడ్డి ఇల్లరికం పెళ్లి చేసుకున్నాడు. రాఘవేంద్రమ్మకు పిల్లలు లేకపోవడంతో ఇటీవల భార్య రాఘవేంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.తన అత్తగారి పేరు మీద ఉన్న భూమి1.30 గుంటల భూమి,అదే గ్రామానికి చెందిన వ్యక్తికి 84 లక్షలకు అమ్మడంతో ఈ విషయం తెలుసుకున్న నరసింహారెడ్డి,రిజిస్ట్రేషన్ ఆపాలని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. ఈ విషయం తాసిల్దార్ తిరుపతయ్య పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వచ్చి బాధితుని సంధాయించి పోలీస్ స్టేషన్ కి తరలించారు.

జడ్చర్ల మున్సిపల్ శానిటేషన్ కార్మికులకున్యాయం చేయండి

- జడ్చర్ల మున్సిపల్ పట్టణ కమిటీ అధ్యక్షుడు మహేష్



నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల మున్సిపల్ శానిటేషన్ కార్మికులకు న్యాయం చేయాలని పట్టణ కమిటీ అధ్యక్షుడు మహేష్ అన్నారు. జడ్చర్ల మున్సిపల్ శానిటేషన్ కార్మికులు విధులు నిర్వహించిన అనంతరం 11 గంటలకు సిగ్నల్ గడ్డ దగ్గర అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంట వరకు 8 గంటల పని అమలు చేయమని,, జడ్చర్లలో లేనటువంటి శానిటరీ ఇన్స్పెక్టర్ పోస్టుకు , డిప్యూటేషన్ పైన వచ్చిన నాగేష్ శానిటర్ ఇన్స్పెక్టర్ కార్మికులను, మహిళను ఇష్టాను సారంగా దూషిస్తున్న శానిటరీ ఇన్స్పెక్టర్ డిప్యూ టేషన్ రద్దు చేయమని, కార్మికులను ప్రత్యక్షంగా హాజరు విధానం అమలు చేయాలన్నారు. ఇప్పటివరకు 22 మంది కార్మికులు చనిపోయినప్పటికీ, సంస్థ నుంచి రావాల్సిన చని పోయిన కార్మికుల కుటుంబాలకు ఎటువంటి బెని ఫిట్స్, న్యాయం చేయ లేదన్నారు. ఇప్పటివరకు పనిచేసిన కమిషనర్లు అందరూ కూడా కార్మికులకు అన్యాయం చేశారని మీరు కూడా అన్యాయం చేయొద్దన్నారు. కమిషనర్‌కి ఈ సమస్యల పట్ల గత నెల 23 న వినపత్ర మిచ్చినప్పటి నుండి ఈనెల ఐదు తారీకు వరకు కమీషనర్ తనకు ఏమి పట్టనట్లుగా ఉండి, కార్మికులు5 వతేదీ నుండి కార్మికులు తమ విధులు నిర్వహించుకుంటూ దశల వారిగా పోరాటాలు, ఆందోళన కార్యక్రమాలు, చేస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

'ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే బీఆర్ఎస్ కుట్రలు'



నవతెలంగాణ మిడ్జిల్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేసి చూపిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినంక రైతులందరికీ మూడు సార్లు 2 లక్షల రూపా యలు రుణమాఫీ చేసి చూపించిందని రైతుల రుణమాఫీని జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నాయకులు ధర్నాల పేరుతో నాటకాలు ఆడుతు న్నారని మిడ్జిల్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్‌గౌస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలయ్య బీఆర్ఎస్ నాయకులు పై మండి పడ్డారు. బుధవారం మిడ్జిల్ మండల కేంద్రంలోని మాజీ ఎంపిటిసి గౌస్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 2 లక్షల రుణ మాఫీ చేస్తామని మాట ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర రేవంత్ రెడ్డి రాష్ట్రం లోని రైతులకు రెండు లక్షల రుణ మాఫీ పూర్తి చేశారన్నారు.కొందరికి టెక్నికల్ ఇషయ్య వల్ల రుణమాఫీ కాకపోవచ్చని అలాంటి సమస్యను కూడా పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని వారు తెలిపారు.స్థానిక మండల ఏవోలను పూర్తి ఆధారాలతో సంప్ర దిస్తే వారికి కూడా రుణమాఫీ అవుతు ందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు రైతుల పట్ల నిజంగా ప్రేమ ఉంటే గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి రుణమాఫీ ఎందుకు చేయలేదో సమాధానం చెప్పి ధర్నా చేపట్టాలని వారు సవాల్ విసిరారు. కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లులు ఉస్మాన్, పర్వతాలు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు అశోక్, కోట్ల సత్తయ్య ,శివ గౌడ్, అఖిల్ నరేష్ తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా భారత్ బంద్



నవతెలంగాణ-మహమ్మదాబాద్

ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ బుధవారం జరుగుతున్న దేశ వ్యాప్త బంద్ లో భాగంగా మండల వ్యాప్తంగా బంద్ విజయవంతం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పత్తి గోపాల్ మాట్లాడుతూ. సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం అని తెలిపారు. ఎస్సీ ఎస్టీలలో విభేదాలు సృష్టించడానికి ఈ వర్గీకరణ తీసుకొచ్చారని, వెంటనే సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రంగయ్య, ఆర్ కేశవులు,దాసు, వెంకటయ్య, బాలరాజు, బాలయ్య, జయ ప్రకాష్, సుధాకర్ పాల్గొన్నారు.

ఇండ్ల మధ్యన మురుగునీరు

- పట్టించుకోని అధికారులు.
- దోమలు.పందులకు ఈగలేక పోతున్నాం.
- కాలనీల మధ్య ఇలా ఉంటే రోగాలు రావా.

నవతెలంగాణ- బాలానగర్



బాలానగర్ మండల కేంద్రంలో,వివిధ గ్రామాలల్లో కాలనీలలో నీరు పేరుకు పోవడంతో దోమలకు. ఈగలకు. పంది లకు దుర్గంధ వాసనకు తట్టుకోలేక పోతున్నా మని కాలనీ వాసులు తెలిపారు. బాలానగర్ మండల కేంద్రంలో పాత హై స్కూల్ వెనకాల మురుగునీరు నిలవడంతో దోమలకు. పిల్లలకు. పందులకు తట్టుకోలేక పోతున్నా మని కాలనీవాసులు తెలిపారు.

స్వచ్ఛదనం పచ్చదనం అంటే ఇదేనా.

బాలానగర్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో పురాతన భవనాలు తుమ్మురు వర్షానికి కాలనీల మధ్యన పచ్చటి గడ్డి పిచ్చి మొక్కలు మొలకెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. క్రిమి కీటకాలు పాములు పారాడుతున్నాయని స్థానికులు తెలిపారు. స్వచ్ఛ ధనము పచ్చదనానికి నిధులు వచ్చినప్పటికీ కేవలంమెయిన్ రోడ్డు ఉంటనే శుభ్రం చేశారని గల్లీలలో మార్చారని గల్లీలలో మరిచారాన్ని స్థానికులు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
గురువారం | ఆగస్టు 22, 2024 | www.navatelangana.com

రైతుల సమస్యలను పరిష్కరించాలి

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రభుత్వం రైతులకు మంజూరు చేసిన రుణమాఫీలో నెల కొన్న టెక్నికల్ సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కే.ప్రశాంత్ కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం ఆయన ఆత్మ కూరు పట్టణంలోని వ్యవసాయ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ రైతులకు వివిధ కారణాలతో నిలిచి పోయిన రుణమాఫీ, రైతుల సమస్యలు పరిష్కరించి సకాలంలో రైతులందరికీ రుణమాఫీ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షుడు పరమేష్, నాయకులు జూరాల మహమ్మద్, గణేష్, జబ్బార్, బాలగౌడ్, కానాపురం భగవంతు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం

నవతెలంగాణ-ఆత్మకూరు



పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణిని ఆస్పత్రికి తరలిస్తుండగా అంబులెన్స్‌లో ప్రసవించింది. అంబులెన్స్ ఏటీఎం యశోద వివరాల మేరకు ఆత్మకూరు మండల పరిధిలోని జూరాల గ్రామానికి చెందిన గర్భిణీ లక్ష్మీ బుధవారం ఉదయం పురిటి నొప్పులతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. దీంతో అంబులెన్స్ గ్రా మానికి చేరుకొని గర్భిణిని ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే పురిటినొప్పులు అధికం కావడంతో అంబులెన్స్‌లోనే కాన్పు చేయడంతో మగ బిడ్డకు జన్మనిచ్చినట్లు తెలిపారు.

నిబంధనలు లేకుండా రుణమాఫీ చేయాలి

- నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి
- వచ్చే నెల 1 నుంచి 17 వరకు సాయుధ తెలంగాణ వారోత్సవాలు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ.జబ్బార్

నవతెలంగాణ-పాన్‌గల్

ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రతి రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ. జబ్బార్ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాన్‌గల్ మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో బుధవారం పరుశురాం అధ్యక్షతన పార్టీ మండల కమిటీ, శాఖ కార్యదర్శిల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జబ్బార్, మండల కార్యదర్శి ఎం.బాల్యానాయక్ హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. నిరుద్యోగులు, ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 1నుంచి 15 వరకు అన్ని గ్రామాల్లో సర్వే నిర్వహిం చామన్నారు. సర్వే ఆధారంగా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తునామని రైతుల రుణమాఫీ విషయంలో రెండు లక్షల రూపాయలు మాఫీ స్పష్టత రాలేదని వారు అన్నారు. రేషన్ కార్డు నిబంధనతో 50 శాతం మంది రైతులకు రుణ మాఫీ కాలేదన్నారు. ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1 నుంచి 17 వరకు వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం మండల నాయకులు జములయ్య, పరశురాం, ఎం.వెంకటయ్య, ఎండి.ఖాజా, మల్లేష్, బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాటలు కాదు చేతల్లో చూపండి

- సంత స్థలానికి శాశ్వత పరిష్కారం చూపాలి
- పెబ్బేరు మున్సిపల్ పురపాలకవర్గం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పాలకవర్గం సభ్యులు

నవతెలంగాణ-పెబ్బేరు

అధికార పార్టీ నేతలు మాటలతో కాకుండా చేతలతో చూపాలని మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి అన్నారు. బుధవారం పెబ్బేరు పురపాలక కార్యాలయంలో ఆమె పాలకవర్గంతో కలిసి విలేకరుల సమావేశంలో మాటాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు దాటుతున్న సంత స్థలానికి శాశ్వత పరిష్కారం చూపలేకపోయారని ఆమె విమర్శించారు. 30 ఎకరాల 19 గుంటల స్థలానికి స్థానిక ఎమ్మెల్యే మెఘారెడ్డి ఆదేశాల మేరకు పురపాలక వర్గం తీర్మానం చేసిఇచ్చామని, మంత్రి జూపల్లి కృష్ణారావుకు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి, పార్లమెంట్ సభ్యుడు మల్లురవి దృష్టికి తీసుకుపోయామన్నారు. సంతస్థలం శాశ్వత పరిష్కారమైతే అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ కు చెందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం వల్ల సంత స్థలం శాశ్వత పరిష్కారం చేయాలంటే వారి ఆధీనంలోనే ఉంటుందని త్వరగా పరిష్కరిస్తే పట్టణ ప్రజలు సంతోషిస్తారని అన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ కర్రె స్వామి, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, రామకృష్ణ, గోపి బాబు, పార్వతి మహేందర్, పద్మా వేణు తదితరులు పాల్గొన్నారు.

పోరాటంతోనే ఏకలవ్య ఫైనాన్స్ కార్పొరేషన్

- ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బలరాం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎరుకల సంఘం నాయకులు

నవతెలంగాణ- పెబ్బేరు

ఎరుకల హక్కుల పోరాట సమితి నేతృత్వంలో 27 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితమే ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటయ్యిందని ఎరుకల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వోలుగమాను బలరాం అన్నారు. బుధవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పాదయాత్రలు, అనేక జిల్లాల్లో వేలాది మందితో జిల్లా సదస్సులు, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం నుంచి దేశవాళీ పందుల చంపివేతను ఆపు చేయించడం, బోరియా కమిషన్ హైదరాబాదుకు వచ్చి రెండు రోజులు వేలాది మందితో ఎరుకల ప్రజలతో సదస్సు నిర్వహించి వారి అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం, నాటి గిరిజన సంక్షేమ శాఖ ట్రైకార్ సంస్థ నుం చి అక్రమజీవో నెంబర్30 ను రద్దు చేయడం, గిరిజన సంక్షేమ రంగంలో మైదాన ప్రాంత ఐటిడిఏను సాధించుకోవడం, 2004 సంవత్సరంలో రాజకీ ప్రాధాన్యతను సాధించుకున్నామన్నారు. పోరాటాల ఫలితమే ఈ ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలోని ఎరుకల సమాజానికి తీరని అన్యాయం చేసిందని, ఎరుకల జాతిలో వెలుగు రేఖలు నేటి ప్రభుత్వం ద్వారా దశ కనబడుతుందని, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఆహ్వానిస్తూ నిజమైన ప్రభుత్వాలకు అండగా ఉండాలని నిరుపేద ఎరుకల తెగ ప్రజల బతుకులు మారాలనికోరుకుంటున్నామన్నారు. ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్వాగతిస్తూ, ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌ను కూడా ఎరుకల హక్కుల పోరాట సమితికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనివలన ఇటు ప్రభుత్వ లక్ష్యం, అటు ఎరుకల ప్రజల అభివృద్ధి ఏకకాలంలో జరుగుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయికి వెళ్లి పంటల నమోదు చేయాలి

- ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి
- కలెక్టర్ ఆదర్శ్ సురభి
- వీపనగండ్ల, పాన్‌గల్ మండలాల్లో ఆకస్మిక పర్యటన
- పంటల నమోదు ప్రక్రియ పరిశీలన, పీహెచ్‌సీలు, పాఠశాలల తనిఖీ

తెలంగాణ- వీపనగండ్ల

క్షేత్రస్థాయికి వెళ్లి రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదర్శ సురభి వ్యవసాయాధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన మండల పరిధిలోని కల్వరాల, వీపనగండ్ల గ్రామాల్లో పర్యటించి రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించారు. వీపనగండ్లలో రైతు ధర్మారెడ్డి సాగు చేసిన కంది పంటను పరిశీలించి ఎన్ని ఎకరాల్లో పంట సాగు చేశారని, ఎకరాకు ఎంత దిగుబడి వస్తుంది, క్వింటా కందులు ఎంత రేటు వస్తుందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులు ఎన్ని ఎకరాల్లో ఏఏ పంటలు సాగు చేశారని, ఆన్‌లైన్‌లో ఎంత నమోదు చేశారని ఏఈఓ రజితను అడిగి తెలుసుకున్నారు. అందుకు ఏఈఓ 3,500 ఎకరాల్లో పంటలు నమోదు చేశామని చెప్పగా ఆన్‌లైన్‌లో చూయించండి అని అడగగా 300 ఎకరాలు మాత్రమే అమలు చేసినట్లు చెప్పడంతో అసహనం వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు కార్యాలయాల్లో కూర్చోకుండా పది రోజుల్లో క్షేత్రస్థాయికి వెళ్లి పంటల నమోదు పూర్తి చేయాలన్నారు. అనంతరం కల్వరాలలో రైస్ మిల్లును సందర్శించి ఎంత ధాన్యం నిల్వ ఉంది, ఎన్ని క్వింటాళ్ల బియ్యం ఉన్నాయని అడిగి తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. అనంతరం మండల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పథకం కింద ఎన్ని నిధులు మంజూరు అయ్యాయి ఏ పనులు చేపట్టారని ఎస్ఓ అరుణను అడిగి తెలుసుకొని పనులను పరిశీ లించారు. పనులు ఇంత ఆలస్యం ఎందుకయ్యా అని ఏఈ ని ఫోన్ ద్వారా అడిగి తెలుసుకొని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనాన్ని, మినరల్ వాటర్‌ప్లాంట్‌ను, స్టోర్ రూమ్‌లో ఉన్న నిత్యవసర సరుకులు పరిశీలించారు. నూనె ప్యాకెట్ల మీద ఎక్స్పైరీ డేట్ పరిశీలించి నాణ్యమైన సరుకులు అందుతున్నాయా లేదా సరిగా ఉన్నాయా లేదా క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రతిరోజు ప్రధానోపాధ్యాయులు భోజనాన్ని తిని పరిశీలించాలన్నారు. బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా బాలుర ఉన్నత పాఠశాలలో సరిపడ ఉపాధ్యాయులు ఉండడంతో రెండు పాఠశాల విద్యార్థులకు కంబైండ్ గా పాఠాలు బోధించాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఆదేశించారు. అదేవిధంగా ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాల పక్కన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఏర్పాట్లు చేయాలని అందుకు ఎస్టిమేషన్ వేసి పంచాయతీరాజ్ శాఖ అధికారులకు పంపాలని ఎంపీడీవో శ్రీనివాసరావును ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవ సా యశాఖ అధికారి, ఏఎంఓ, మహానంది, మండల వ్యవసాయ శాఖ అధికారి డాకేశ్వర్ గౌడ్, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణమూర్తి, ఆర్ఐ కురుమూర్తి, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రసవాల సంఖ్య పెంచాలి

పాన్‌గల్: ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి వైద్యులకు సూచించారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి, కస్తూర్బా పాఠశాల, దళితవాడ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ముందుగా ఆయన కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తుందన్నారు. ఉపాధ్యాయులు బోధన, భోజనం, విద్యార్థులకు వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. పీహెచ్‌సీని తనిఖీ చేసిన ఆయన ఆసుపత్రిలో అన్ని రకాలు పరీక్షలు నిర్వహించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసలవాల సంఖ్య పెంచాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. రైతులకు రుణమాఫీ విషయంలో వ్యవసాయ, బ్యాంక్ అధికారులు ప్రభుత్వ గైడెన్స్ పాటించాలని, రుణమాఫీలో రైతులను ఇబ్బం ది పెట్టొద్దని సూచించారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో గోవిందరావు, వ్యవసాయ అధికారి, వైద్యాధికారి చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న కలెక్టర్



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్



సరుకులను పరిశీలిస్తున్న కలెక్టర్ సురభి

బ్యాంకుల వద్ద బారులు దీరిన రైతులు

నవతెలంగాణ-ఆత్మకూర్

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేయడంతో అవి తమ ఖాతాలో జమ అయ్యాయో లేదోనని తెలుసుకోడానికి ఆత్మకూరు పట్టణంలోని వివిధ బ్యాంకుల వద్ద రైతులు బారులు దీరారు. బ్యాంకుల దగ్గర జాబితా ప్రదర్శించినా రుణాలకు సంబంధించిన పత్రాలు విషయాలు తెలుసు కోవడానికి, రుణాలు మాఫీకానివారు అందుకు గల కారణాలు తెలుసుకోవడానికి చాలామంది రైతులు వస్తుండడంతో బ్యాంకుల వద్ద రద్దీ ఏర్పడింది. పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు వివి ధ గ్రామాల నుంచి రైతులు ఉదయం నుంచి బారులు తీరగా బ్యాంకు వారు సాంకేతిక కారణాలతో కంప్యూటర్లు పనిచేయడం లేదని బోర్డు పెట్టడంతో నిరాశతో వెనుతిరిగారు.



ఆత్మకూరు ఎస్‌బీఐ వద్ద బారులు దీరిన రైతులు

కానరాని సహాయ కేంద్రం

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులు ఎక్కువ మంది రైతులు రుణాలు తీసుకోవడంతో రద్దీ దృష్ట్య ప్రత్యేక సహా కేంద్రం ఏర్పాటు చేయాలని కొన్ని రోజుల క్రితం ఓ పార్టీ నాయకులు బ్యాంకు అధికారులకు విన్నవించినా ఇప్పటివరకు సహాయం కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో చాలామంది రైతులు ఏమీ తెలియక, ఎవరు చెప్పేవారు లేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. కావున ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాటు చేయాలని రైతుల కోరుతున్నారు.

మొక్కుబడిగా సామాజిక తనిఖీ



సామాజిక తనిఖీలో మాట్లాడుతున్న జిల్లా అధికారి

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులపై చేపట్టిన మండల సామాజిక తనిఖీ మొక్కుబడిగా జరిగింది. ఈ ప్రజావేదికలో 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి చివరి వరకు జరిగిన పనులపై 14 గ్రామపంచాయతీలో సామాజిక తనిఖీలు నిర్వహించిన అధికారులు తమ నివేదికలను మండల సామాజిక తనిఖీ సమావేశంలో నివేదించారు. సంవత్సర కాలంలో ఆయా గ్రామాల్లో 4,82,76,728 రూపా యలు పనులు నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద వేసిన సీసీ రోడ్ల పనులకు సంబంధించిన ఎంపీ రికార్డ్స్ పూర్తి వివరాలు ఆయా గ్రామాలలో సామాజిక తనిఖీ బృందానికి అందివ్వలేదని ఆర్పీలు వివరించారు. మండల వ్యాప్తంగా 58,994 రూపాయల రికవరీ, 32000 పెనాల్టీ విధించడం జరిగిందని డీఆర్‌డిఓ ఉమాదేవి అన్నారు. మండల సామాజిక తనిఖీ మొ క్కుబడిగా, తూతూ మంత్రంగా నిర్వహించారని పలువురు అసహనం వ్యక్తం చేశారు. కోట్లల్లో పనులు జరిగితే వేలల్లో పెనాల్టీలు వేసి చేతులు దులుపు కున్నా రని ప్రజాసంఘాల నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో ఎస్‌టిఎం స్టేట్ సామాజిక తనిఖీ అధికారి అజయ్‌కుమార్, ఎస్‌ఆర్పీలు బా లు, ఏపీవో రహీం, జిల్లా అధికారి సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీవో శేఖర్ గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రాఘవేంద్రస్వామి మహోత్సవాలు

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని గురు రాఘవేంద్ర స్వామి దేవాలయంలో రెండు రోజులుగా రాఘవేంద్ర స్వామి సేవసమితి ఆధ్వర్యంలో 353వ మహెూ త్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం పలకీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూండా చారి, ప్రహ్లాద్, మైత్రేయి, తదితరులు పాల్గొన్నారు.



జూరాలకు స్వల్పంగా పెరిగిన వరద

- 5 గేట్లు ఎత్తివేత
- కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి

నవతెలంగాణ-ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధి లోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు బుధవారం స్వల్పంగా వరద పెరిగినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. నారాయణపూర్ డ్యాం నుంచి 57,500 క్యూసెక్కుల నీరు జూ రాలకు వచ్చి చేరుతుందన్నారు. దీంతో 5గేట్లు ఎత్తి 20,540 క్యూసెక్కులు నీటిని దిగువన ఉన్న శ్రీశైలం జలా శయంలోనికి వదులుతునట్లు తెలిపారు. జూరాల ప్రాజెక్టు లో నీటిమట్టం 318. 516 నీటిమట్టం ఉండగా జల విద్యుత్ కేంద్రం ద్వారా 6 యూనిట్లో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 39,446 క్యూసెక్కుల నీరు దిగకు వదులుతున్నారు. నెట్టెంపాడుకు 750, కోయిల్‌సాగర్‌కు 315, లెఫ్ట్ కెనాల్‌కు 50, రైట్ కెనాల్‌కు 645 క్యూసెక్కుల నీరువదులుతు న్నారు. జూరాల ప్రాజె క్టు నుంచి మొత్తం మీద దిగువక 62,669 క్యూసెక్కుల నీటిని శ్రీశైలం జలాశాయానికి వదులు తున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు.



సంగీత కళాకారుడి మృతిపై సంతాపం

నవతెలంగాణ-వీపనగండ్ల



రామశర్మ(ఫైల్)

మండల కేంద్రానికి చెందిన సంగీత విద్యాంసుడు, చెన్నకేశవ స్వామి ఆలయ ప్రధాన పూజారి రామ శర్మ (89) అనారోగ్యంతో మంగళ వారం రాత్రి మృతి చెందాడు విషయం తెలు సుకున్న వివిధ పార్టీల నాయకులు సంతాపం ప్రకటిచారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. రామశర్మ గత 50 సంవత్సరాలుగా పూజారిగా, ఉప సర్పంచ్‌గా, సంగీత కళాకారుడిగా, విద్వాంసుడిగ పేరుపొందారన్నారు. గ్రామంలో పౌరా ణిక నాటక ప్రదర్శనకు తోడ్పాటు అందించేవారని గుర్తు చేశారు. బుధవారం కూతురు విద్యావతి ఆధ్వర్యంలో రమశర్మ అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల్లో మనుమళ్లు రాఘవశర్మ చంద్రశేఖర శర్మ, బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతుల ధర్నాకు తరలిరండి

నవతెలంగాణ-ఆత్మకూర్



అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రుణ మాఫీ చేయాలంటూ గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రైతు ధర్నాను విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం మక్తల్ నియోజకవర్గం కేంద్రంలో ఉదయం 11 గంటలకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు ఆత్మకూరు మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు , బీఆర్ఎస్ నాయకులు, హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం

నవతెలంగాణ - తిమ్మాజిపేట

ఎంఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా చేగుంటకు చెందిన గొడుగు సత్యమ్మ కూతురు గొడుగు కవిత వివాహం సం దర్భంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సురేందర్ రెడ్డి రూ. 10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మారేపల్లి సురేందర్‌రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా పేదింటి ఆడపిల్లల వివా హానికి ఆర్థిక సాయం చేస్తున్నారు. కుటుంబ సభ్యులు గ్రామస్తులు సురేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బీఎల్‌ఓలకు శిక్షణ తరగతులు

నవతెలంగాణ- ఇటిక్యాల

మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో స్పెషల్ సమ్మర్ రివిజన్ 2020లో భాగంగా బుధవారం బీఎల్ ఓలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఓటర్ లిస్ట్ నమోదు కార్యక్రమంలో ఇంటింటి సర్వే నిర్వహించి ఎలాంటి తప్పులు లేకుండా లిస్టు తయారు చే యాలని తాసీల్దార్లు బీఎల్ఓలకు సూచించారు. కార్యక్రమంలో తాసీలార్లు నరేందర్,ధరణిషా, ఆర్ఐలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం | ఆగస్టు 22 .2024 | www.navatelangana.com

షరతులు లేకుండా రుణమాఫీ వర్తింప చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ



నవ తెలంగాణ- అచ్చంపేట

రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపచేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని టీఎన్జీవో భవనంలో సీపీఐ(ఎం) పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన జాన్ వెస్లీ మాట్లాడారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చరిత్ర విధించడం సరైనది కాదని 30 ఒక్క వేల కోట్లు రుణమాఫీకి అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించింది కానీ కేవలం 17 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసిందని అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులు పోటీలో ఉండి ప్రజల మద్దతు కోరాలని పిలుపునిచ్చారు. గత నెల రోజులుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల సమస్యల కోసం సర్వే నిర్వహించడం జరిగింది.ప్రతి గ్రామంలో సమస్యలు చెప్పుకోవడానికి ప్రజలు వచ్చారని అనేక సమస్యలు పార్టీ దృష్టికి తీసుకువచ్చారని గుర్తు చేశారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేశామని గుర్తు చేశారు. ఆయా ప్రభుత్వ శాఖల పరిధిలోని ప్రజల సమస్యలను గుర్తించి సంబంధిత కార్యాలయం ముందు నిరసనలు అధికారులకు వినతిపత్రం ఇవ్వాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. పట్టణ కేంద్రాల్లో మండల కేంద్రాల్లో ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు పోరాటాలు చేయాలని సూచించారు.మహాలక్ష్మి పథకం ప్రజలు అధిక సంఖ్యలో వినియోగించుకుంటున్నారు పెరిగిన జనాభాకు అనుకూలంగా ఆయా డిపోలలో బస్సుల సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. అతివృష్టి కారణంగా కేరళ రాష్ట్రంలోని వరద బాధితులకు రాష్ట్ర కమిటీ విరాళాలు సేకరించి ఆర్థిక సహాయం అందజేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దేశనాయక్, ఆర్ శీను, కందికొండ గీత, ఆంజనేయులు, వివిధ మండలాల నాయకులు ఉన్నారు.

గిరిజన గురుకుల పాఠశాలలో తనిఖీ

నవ తెలంగాణ -అచ్చంపేట



మండల పరిధి లోని ఐనోల్ గ్రామం లోని గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ, కి సంబంధించిన మహబూబ్‌నగర్ రీజియన్, అధికారి ఆర్‌సి ఓ,పి.కళ్యాణి బుధవారం ఆకస్మాతుగా తనిఖీ చేశారు.వసతులు, సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వరుసగా కురుస్తున్న వర్షాలకు సిజినల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటిం చాలని అవగాహనా కల్పించారు. ఎఫ్ఏవన్ పరీక్షల గురించి విద్యారులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను వంట గదులను, భోజనశాలాలను, ఆట స్థలాలను పరిశీలించారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రిన్సిపాల్ , వైస్ ప్రిన్సిపాల్ లను ఆదేశించారు.

నిరుపేదలకు సీఎం సహాయనిధి వరం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

అనుకోకుండా జరిగే ప్రమాదాలకు గురైన వారికి, అనారోగ్యం పాలై చికిత్స చేయించుకోలేని నిరుపేదలకు సీఎం సహాయనిధ కొండంత అండగా ఉంటుందని మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య లు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభావతి, బ్యాగరి మంగమ్మ అనే మహిళలు అలాగే శివ అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున విషయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావుకు తెలుపగా ఆయన వెంటనే స్పందించి వీరికి మెరుగైన చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ చెక్కులను మంజూరు చేయించారు.చెక్కులను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ లు వేగరి బ్యాగరి మంగమ్మకు 60 వేల రూపాయల చెక్కును, ప్రభావతికి 60 వేల రూపాయల చెక్కును అలాగే శివకు 39వేల రూపాయల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య , శశికళ శివశంకర్ , మాధవి అశోక్ రెడ్డి ,మాజీ వార్డు మెంబర్ గడ్డిగోపుల ఎల్లయ్య , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవగారి లక్ష్మయ్య , సూగురి నారాయణ, దాదే కురుమయ్య , యువనాయకులు బ్యాగరి మల్లేష్, ఉప్పరి శంకర్,అలీ అక్బర్ ,బాలస్వామి ,తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ వృద్ధుల దినోత్సవం

నవతెలంగాణ- బిజినేపల్లి



మండలంలోని లూర్దు నగర్ కాలనీ లో రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశానుసారం నాగర్ కర్నూల్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రపంచ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని బిజినపల్లి మండలంలోని లూర్దు నగర్ కాలనీలో గల వృద్ధాశ్రయం ప్రశాంత నిలయం ను నాగర్ కర్నూల్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రెటరీ జి. సబిత సందర్శించారు. ఈ సందర్భంగా ప్రశాంతి నిలయంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులతో మాట్లాడి వారి యోగక్షేమాలను వారికి కల్పిస్తున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. వారు నివాసం ఉంటున్న గదులను, వంట గదులను స్టోర్ రూమ్ ను,డైనింగ్ హాల్ను పరిశీలించారు. వారికి అందిస్తున్న ఆహార పదార్థాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు అవసరమైన వైద్య సదుపాయాలు అందించాలని సంబంధిత వైద్య సిబ్బందికి సూచించారు. వారికి ఎటువంటి ఇబ్బందులు ఉన్నా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజినపల్లి తహసీల్దార్ శ్రీరాములు ఎస్ఐ నాగ శేఖర్ రెడ్డి న్యాయవాదులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ కందనూలు

భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లాలో చలో కలెక్టరేట్ బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎద్దుల అంజన్ రెడ్డి భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులు ఎద్దుల అంజన్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి గండ్ల చంద్రయ్య ,జిల్లా ఉపాధ్యక్షులు కనికే బంగారయ్య , డివిజన్ సభ్యత్వ ప్రముఖ్ పోలీస్ కృష్ణయ్య, సహ ప్రముఖ్ సతారపు అశోక్ రెడ్డి జిల్లా రోజుగర్ ప్రముఖ్ మలిచెట్టి శరవంద సీనియర్ సభ్యులు డిండి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కౌన్సిల్ సభ్యునిగా ప్రేమ్ కుమార్

నవతెలంగాణ కందనూలు

భారత కమ్యూనిస్టు పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా లక్ష్మాచారి భవన్ లో నిర్మాణ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా సీపీఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యవర్గం సభ్యులు, కౌన్సిల్ సభ్యులు ఏఐఎస్ఎఫ్ నాగర్కర్నూల్ జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్ ని జిల్లా కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకున్నారు. బల్ముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

13వ వార్డులో పనుల పరిశీలన

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో శమీవృక్ష ఆవరణలో దసరా నవరాత్రుల ఉత్సవాల కోసం నిర్మిస్తున్న అమ్మవారి మంటపం నిర్మాణ పనులను నేడు స్వయంగా పరిశీలించారు.13వ వార్డు కౌన్సిలర్ మేకల శిరీష కిరణ్ యాదవ్ ,శమీవృక్ష అభివృద్ధి కమిటీ నాయకులు,కాంగ్రెస్ నాయకులు బోరెల్లి మహేష్ ,శమీవృక్ష అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి మేకల కిషోర్ యాదవ్.వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మంటపం పనులను నాణ్యతతో చేయాలన్నారు.ఈ సందర్భంగా వారితో పాటు కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు రాజు యాదవ్,భాస్కర్ యాదవ్ తదితరులు ఉన్నారు.



మధ్యాహ్నా భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలి
- రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాస్ లక్ష్మణ్

నవతెలంగాణ - తెలకపల్లి



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాస్ లక్ష్మణ్ అన్నారు. బుధవారం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను కోరుతూ బుధవారం తెలకపల్లి మండలం నుంచి హైదరాబాద్ చలో కమిషన్ కార్యాలయానికి బయలుదేరిన మధ్యాహ్న భోజన కార్మికులను అక్రమంగా అరెస్టు చేసి అంబర్పేట పోలీస్ స్టేషన్లో నిర్బంధించారని ఈ అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఏం విజయ్ గౌడ్ మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ బాదావాత్ సంతోష్

నవ తెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూలు జిల్లాలో నాన్ లేఅవుట్ భూముల క్రమబద్ధికరణ కోసం దరఖాస్తు చేసుకున్న అవుట్ ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియకు పర్యవేక్షణ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం తో కలిసి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల కమబద్రీకరణపై రెవిన్యూ, పంచాయతీరాజ్, సాగు నీటిపారుదల, మున్సిపల్ అధికారులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ. క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేసి ప్రభుత్వ భూములను కాపాడాలని, దరఖాస్తులు న్యాయ బద్దంగా ఉన్న వాటిని గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ప్రభుత్వానికి నష్టం వాటిల్లకుండా భూముల రెగ్యులరైజ్ కు పూర్తిస్థాయి పత్రాలు న్యాయబద్ధంగా ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 2020 సంవత్సరం నాటికి దరఖాస్తు చేసుకున్న 67,603 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యటించి న్యాయబద్ధమైన వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయితీల పరిధి స్థాయిలో 23,609 దరఖాస్తులు నాలుగు మున్సిపాలిటీల పరిధిలో 43,994 దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు.గ్రామ, మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి గ్రామానికి, మున్సిపాలిటీకి రెవెన్యూ ఇన్స్పెక్టర్, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి,ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను ముందుగా సి.జి.జి (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) ద్వారా ఆన్ లైన్ లో ఫీల్టర్ చేసే సమయంలో ఏవైనా సందేహాలు ఉంటే పూర్తిస్థాయి పత్రాల కోసం దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్‌రావు, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి శేఖర్, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి మహిళా సాధికారత సాధించాలి

పొదుపు సంఘాల ద్వారా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే చేయూతను సద్వినియోగం చేసుకొని, మహిళలు స్వశక్తితో ఎదగాలని తద్వారామహిళా సాధికారత సాధించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా శక్తి పథకం ద్వారా పాడి గేదెలు పెరిటి కోళ్ల పెంపకంపై మండల స్థాయి సెర్ప్, మెట్మా అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం రూపొందించిన ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా నాగర్ కర్నూల్ జిల్లాలో పాడి పశువుల పెంపకం పెరటికోళ్ల పెంపకాన్ని విస్తృతంగా చేపట్టాలని, గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే పనులను స్పీడప్ చేయాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.నాగర్ కర్నూల్ జిల్లాలో మొత్తం 13,086 స్వయం సహాయక పొదుపు సంఘాలు, గ్రామ సహాయక సంఘాలు 617 ఉండగా 1,46,446, మంది సభ్యులు మహిళా సంఘాలలో కొనసాగుతున్నారని తెలిపారు.కలెక్టరేట్లో మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేశామన్నారు. నేడు నిర్వహించిన సమావేశాలలో క్యాంటీన్ నుంచి దాదాపుగా 15,వేల రూపాయల వరకు వాటర్ బాటిళ్ల, టీ బిస్కెట్లను తీసుకురావడంతో మహిళలకు చేయూతనందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి చిన్న ఓబులేష్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా పాడి పరిశ్రమ అభివృద్ధి, ధనరాజ్, అధికారి తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలను గౌడౌన్‌కు తరలింపు

ఇటీవల నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో వినియోగించిన నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 885 ఈవీఎంలను తిరిగి జిల్లా కేంద్రంలోని ఈవీయం గోడౌన్ కు తరలించారు.పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసి 50 రోజులు పూర్తయినందున. ఈ ఎన్నికపై రాజకీయంగా ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాలేదు. దీంతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోటీ చేసిన అభ్యర్థుల సమక్షంలో జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ సందర్శించారు. అక్కడి స్ట్రాంగ్ రూం తాళాలు తెరిపించారు. అందులో భద్రపరిచిన ఆయా నియోజకవర్గాల ఈవీఎంలను పరిశీలించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోటీ చేసిన అభ్యర్థుల వారి సమక్షంలోనే వాటిని కలెక్టరేట్ కు దగ్గరలో గల ఈవీఎం గోడౌన్కు తరలించి అక్కడ భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రతినిధిగా హబీబ్, పార్లమెంట్ ఎన్నికలో పోటీ చేసిన ఇండిపెండెంట్ అభ్యర్థి గడ్డం విజయ్, టిడిపి పార్టీ తరపున బాలకృష్ణ, వైయస్సార్ పార్టీ తరపున హుస్సేన్, బి ఎస్ పి పార్టీ తరపున రామకృష్ణ, ఎన్నికల విభాగపు సుపరిండెంట్ జాకీర్ అలీ, ఎలక్షన్ డిటి రఘు తదితరులు పాల్గొన్నారు.



పరిశుభ్రత పాటిస్తేనే 'ఆరోగ్యం'

నవతెలంగాణ- బిజినేపల్లి


బిజినేపల్లిలో..

మండలంలోని గౌరారం గ్రామంలో నిత్యం ఆరోగ్యంగా ఉండాలంటే, కుటుంబంలోని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటిస్తేనే ఆరోగ్యం ఉంటారని బిజినపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.కతలప్ప అన్నారు. బుధవారం మండల పరిధిలోని గౌరారం గ్రామంలో కాలానుగుణంగా సోకిన వ్యాధులకు నివారణ చర్యల్లో భాగంగా ప్రతి ఒక్కరు ఆరోగ్యం ఉండుటకు ఇంటింటా సందర్శిస్తూ ఆరోగ్యం పై అవగాహన పెంచారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు, తద్వారా వృద్ధి చెందే దోమలు, క్రిమి కీటకాలు, వాటి ద్వారా సోకే విష జ్వరాలను సోకకుండా ఉండుటలో భాగంగా గారారంలో ఇంటింటా పరిసరాలను పరిశీలిస్తూ,ఆరోగ్య అవగాహన కల్పించారు. లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య కార్యకర్తలు అబ్దుల్ సలీం,టి.యాదగిరి లు దోమలు పుట్టకుండా, కుట్టకుండా ఉండుటకు ప్రత్యేకఅవగాహన కల్పించారు.గ్రామంలో ప్రత్యేకంగా జ్వర పీడితుల సర్వే నిర్వహించారు. ఇంటింటా పైరితం స్ప్రే చేశారు. ఆశా కార్యకర్తలు అబేట్, టెమీపాస్ ను నీటి నిల్వ ఉన్న పాత్రలలో వేశారు.పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రతి కుటుంబం త్రాగే నీటిని మరగకాచి, చల్లార్చి,వడపోసి తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు అబ్దుల్ సలీం యాదగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శి బి రాధిక ఆశా కార్యకర్తలు ఆసిఫాబేగం, బాలమణి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరం ప్రారంభం

నవతెలంగాణ- తాడూర్

ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండాలంటే ముందస్తు జాగ్రత్త లు తీసుకోవాలి డా సంతోష్ అభిరామ్ అన్నారు. బుదవారం నేషనల్ ఆయుష్ మిషన్ ఆదేశాల మేరకు తాడూర్ ప్ర.ఆయుర్వేద వైద్యశాల జీరియాట్రిక్ (వయోవృద్ధులు కు) ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రోగాలు వచ్చాక ఆస్పత్రుల కు తిరగడం కన్న మన పూర్వీకుల నుండి వచ్చిన వైద్యాన్ని ఎంచుకోవాలన్నారు అదే విధంగా ఆయుష్ జిల్లా ప్రోగ్రాం అధికారి డా, సురేష్ మాట్లాడుతూ ఆయుర్వేదం అన్నది సైన్సు అబివృద్ధి చెందక ముందే మన ఋషులు ప్రకృతి నుండి లభించే మొక్కల నుండి ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా మందులను కనుగొన్నారన్నారు. ఈ వైద్య శిబిరంలో డా.హజారహ్మద్దా దా మంజుల ఫార్మసీస్టులు పి.మురళి కృష్ణ గౌడ్ జె.వెంకటస్వామి గోవింద్ బలాభస్కర్ ఎస్. సి.ఎస్. లు ఎం. డి.రహీమ్ ఎం.డి.జహంగీర్ బాబా ఆశాలు జ్యోతి శశికళ లు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ను సమర్థించే బీఎస్పీ పార్టీని తరిమి కొట్టండి

నవతెలంగాణ- బిజినేపల్లి

ఎస్సీ వర్గీకరణను సమర్థించే ప్రతి మాదిగ బిడ్డ ప్రతి గ్రామం నుంచి బీఎస్పీ పార్టీని తరిమికొట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కరిగల దశరథం పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ అంటే అణగారిన వర్గాల పార్టీ అనుకున్నాం కానీ అది మన పార్టీ కాదని, అగ్రకులాలకి కొమ్ము కాస్తున్న పార్టీ అని తేలిపోయిందని విమర్శించారు. ఇప్పటికైనా మాదిగ లు బీఎస్పీ లో ఉంటే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

మౌమితదేబ్ నాథ్‌ను హత్య చేసిన దుండగులను శిక్షించాలి

నవ తెలంగాణ- కందనూలు

ఆగస్టు 9న కలకత్తా నగరంలో ఆర్ జి కార్ ప్రభుత్వ మెడికల్ కళాశా లలోని జూనియర్ డాక్టర్ మౌమిత దేబ్ నాథ్ పై అత్యంత పాశవికంగా అత్యాచారానికి పాల్పడి, హత్య చేసిన నిందితుడైన సెక్యూరిటీ గార్డ్ సంజయ్ రాయ్ పై కఠిన నిర్ణయం తీసుకోవాలని లేదా ఉరితీయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ళ నిరంజన్ డిమాండ్ చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో డాక్టర్ కాళ్ళ నిరంజన్ జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి నందు కొవ్వొత్తులతో డాక్టర్ మౌమిత దేబ్ నాథ్ కు నివాళులు అర్పించారు. ఈ నిరసన ర్యాలీలో బిజెపి నాయకులు విజయభాస్కర్ రెడ్డి, జిల్లా యువసేన అధ్యక్షులు నేష లక్ష్మయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షులు పబ్బతి శ్రీనివాసులు, నిరంజన్ యాదవ్,శ్రీకాంత్, సుధాకర్ గౌడ్ తదితరు పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ చేయాలని ధర్నా , రాస్తారోకో..


పెద్దకొత్తపల్లిలో..

తిమ్మాజిపేట : కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సుప్రీంకోర్టు వెంటనే ఎస్సీ వర్గీకరణ పై పునరాలోచించి రద్దు చేయాలని మాల మహానాడు జిల్లా నాయకులు మాధవులు అన్నారు. ఎస్సీ ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ బుధవారం తిమ్మాజీపేట మండల కేంద్రంలో బంధు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ జూనియర్ కళాశాలను మాల మహానాడు నాయకులు బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సి యాదగిరి, తాలూకా అధ్యక్షులు కురుమయ్య, నాయకులు మహేష్ మాధవ్ శ్రీను యాదగిరి రమేష్ శివ, లింగం, రమేష్, శేఖర్, నవీన్‌కుమార్, బంగారయ్య, రవికుమార్, వెంకటేష్, చెన్నకేశవులు, సంతోష్, విజయ్ పాల్గొన్నారు.

వెల్దండ : జనాభా ప్రతిపాదికన ఎస్సీ వర్గీకరణ చేసి ఎస్సీ కులాలన్నింటికీ న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ భారత్ బందులో భాగంగా వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు.మండల కేంద్రంతో పాటు గ్రామాలలోని పాఠశాలలను బంధు చేయించారు. అలాగే మండల కేంద్రంలోని దుకాణ సముదాయాలను బందు చేయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలో నీ అన్ని గ్రామాల మాలలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే ఉపసంహరించుకోవాలి రాష్ట్ర మాల మహానాడు ప్రధాన కార్యదర్శి ముచ్చబోతు శంకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోనూ అలాగే కల్వకోల్ గ్రామంలో దేశవ్యాప్తంగా జాతీయ మాల మహానాడు పబ్బతి శ్రీకృష్ణ పిలుపుమేరకు బందును బుధవారం మాల మహానాడు నాయకులు బందును మండల కేంద్రంలోని దుకాణాలను, టీ స్టాళ్లను, చిరు వ్యాపారస్తుల దుకాణాలను మూసి వేయించి బందును విజయవంతం చేశారు. అలాగే కల్వకోల్ గ్రామంలో మాల మహానాడు నాయకులు, మహిళలు స్వచ్ఛందంగా బస్టాండ్ లోని అంబేడర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు ప్రధాన కార్యదర్శి ముచ్చ బోతు శంకర్, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు తగిలి కృష్ణయ్య, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు మారేడు యాదగిరి, మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : మాల మహానాడు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేసి విద్యా సంస్థలు సంపూర్ణంగా బంద్


వంగూరులో..


వెల్దండలో..

చేయడం జరిగింది అని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి భగవంతు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎస్సి, ఎస్టీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ ఎస్సి వర్గీకరణ పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన, ర్యాలీ వంగూరు మండలంలో నిర్వహించినము అన్నారు ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా భారత్ బంద్ నిర్వహించారు. బైక్ ర్యాలీతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేయించారు.వంగూరు మండలం ముందు కూర్చొని నిరసన తెలిపారు.ఎస్సి వర్గీకరణ పై రెండు రాష్ట్రాల సీఎం లు వైఖరి మార్చు కోవాలని మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. దళితులను విభజించు పాలించు విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్గీకరణ రద్దు అయ్యేంతవరకు పోరాటం చేస్తామని వారు తెలిపారు.కార్యక్రమంలో మాల మానాయుడు జిల్లా నాయకులు అంతయ్య మండల అధ్యక్షుడు విష్ణు వర్కింగ్ ప్రెసిడెంట్ నందు మండల అధ్యక్షుడు నాయకులు సాయిబాబు. సురేష్, శేఖర్ ఆనంద్, చెన్నయ్య ,కొండల్ తిరుపతయ్య ,చెన్నయ్య రవి, ఆనందు, సురేష్ ,సాయిబాబు,శ్రీశైలం శ్యామ్ ,ఆంజనేయులు,శేఖర్,మల్లేష్, రమేష్ అర్జున్, రాజేష్ , సాయికుమార్, పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ - తెలకపల్లి



మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో శ్రావణమాసం సందర్భంగా మంగళవారం రాత్రి బోనాల పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.మండలంలోని తెలకపల్లి, రాకొండ తదితర గ్రామాలల్లో పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామాల ప్రజలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్



మునిసిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు సుభాష్ నగర్ కాలనీలో ఓపెన్ జిమ్ తో పాటు పార్కు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు బుధవారం మున్సిపల్ చైర్మన్ సత్యం కు వినతి పత్రం ఇచ్చారు. సుభాష్ నగర్ కాలనీలో ప్రభుత్వ స్థలం ఉన్నందున ప్రజలకు ఉపయోగపడే ఓపెన్ జిమ్ తో పాటు మార్కు ఏర్పాటు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు కోడెల గణేష్ యాదవ్, శ్రీనివాసులు, జగన్, సంతోష్ కుమార్, శ్రీనివాసులు,శివ,శేఖర్, బాలయ్య, శ్రీనివాసులు తదితరులు మున్సిపల్ చైర్మన్ ను కలువగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

కేజీబీవీ సిబ్బందికి షిఫ్టింగ్ కు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కందనూలు



జిల్లాలోని 20 కస్తుర్బాగాంధీ విద్యాలయాల్లో (కేజీబీవీ) కాంట్రాక్టు ప్రతిపాదికన విధులు నిర్వహిస్తున్న ప్రత్యేక అధికారులు, సీఆర్టి లు, పీజీసీఆర్టీలు, పిఈటిలు, అకౌంటెంట్లు, ఏఎన్ఎంలు ప్రస్తుతం పని చేస్తున్న కేజీబీవీలో రెండు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని, జిల్లాలోని ఇతర కేజీబీవీలకు షిఫ్టింగ్‌కు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ యం గోవిందరాజులు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 22 తేదీ నుండి ఈనెల 23వ తేదీ వరకు వెబ్సైట్ ద్వారా%https://schooledu. telangana. gov.in/ISMS%/ దరఖాస్తులు చేసుకోవాలని డిఇఓ బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.

బీఆర్ఎస్ రైతురుణమాఫీ పై ధర్నా తరలిరండి..

నవ తెలంగాణ- వెల్దండ

రాష్ట్ర వ్యాప్తంగా అసంపూర్తి రుణమాఫీపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గురువారం తలపెట్టిన ధర్నాకు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల టిఆర్ఎస్ నాయకులు బుధవారం ఒక ప్రకటనలు తెలిపారు. ఉదయం 10:30 గంటలకు నిరసన , ధర్నా నిరసన ప్రారంభమవుతుందని ధర్నా కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ నాయకులు జైపాల్ యాదవ్ తదితర నియోజకవర్గ నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు. వెల్దండ మండలంలోని ఆయా గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆరోగ్యశ్రీ పథకంలో సమస్యలు పరిష్కరించాలని నిరసన

నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లాలోని ఆరోగ్యశ్రీ పథకం కింద పనిచేస్తున్న ఆరోగ్య మిత్రులు తమ సమస్యల పరిష్కారం కోసం బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.17 సంవత్సరాలుగా అతి తక్కువ జీతాలతో పని చేస్తుండటంతో, తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమ్మెబాట పట్టారు. ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా కాకుండా నేరుగా ట్రస్టు ద్వారా చెల్లించాలన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ వర్తింప చేయాలి: సీపీఐ

నవతెలంగాణ -నాగర్ కర్నూల్ రూరల్

షరతులు లేకుండా రుణమాఫీ వర్తింప చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యాలయం, లక్ష్మణాచారి భవన్ లో రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జి అధ్యక్షతన జిల్లా నిర్మాణ కౌన్సిల్ నిర్వహించారు. ఈ కౌన్సిల్ కు ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ హాజరై, మాట్లాడుతూ.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొంతమంది రైతులకు చేసిన రుణమాఫీని, ఇతర రైతులకు కూడా ఎలాంటి షరతులు లేకుండా రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, ఎస్ఎండి ఫయాజ్, కె కేశవులు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ, పెబ్బేటి విజయుడు, కోళ్ల యేసయ్య, కొమ్ము భరత్, ఆర్ ఇందిరమ్మ, మండల కార్యదర్శులు బి శ్రీనివాసులు, కృష్ణాజీ, మండల సమితి సభ్యులు పాల్గొన్నారు.



పెండింగ్ కేసులపై సమీక్ష

నవతెలంగాణ - నారాయణపేట

పెండింగ్ కేసులపై నారాయణపేట సర్కిల్, కోస్గి సర్కిల్ పోలీసు అధికారులతో డీఎస్పీ ఎన్. లింగయ్య జిల్లా కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసులపై సీఐ, ఎస్ఐ లను అడిగి తెలుసుకొన్నారు. గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలి. ఏ ఏ అంశాలు కోడికరించాలనే తదితర అంశాలపై వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపీ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని అన్నారు. కేసుల్లో శిక్షల శాతం పెంచాలని, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలన్నారు. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. కేసు నమోదు నుంచి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలనిఅన్నారు. గంజాయి, గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలని సూచించారు. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా ఛేదించాలి, కేసుల ఛేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలన్నారు. పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని , బాధ్యతగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలన్నారు.ఈ సమావేశంలో సీఐ లు శివశంకర్, దస్రు నాయక్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, బాల వెంకటరమణ, ఏఎస్ఐ లు స్టేషన్ రైటర్లు, తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలి

- ఎంటీఓ ఆర్ఎస్ఐ శివ శంకర్



నవతెలంగాణ - నారాయణపేట

డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఎంటీఓ ఆర్ఎస్ఐ శివశంకర్ అన్నారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలోని ట్రైనింగ్ సెంటర్ ఎంటీఓ ఆర్ఎస్ఐ శివశంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంటీఓ మాట్లాడుతూ జిల్లా పోలీస్ స్టేషన్లలో పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు పెట్రోలింగ్ వాహనాన్ని నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని, రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరస్తులపై నిఘా ఉంచాలని అన్నారు. ముందస్తు నేరాలు జరగకుండా చూడాలని సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. వాహనాలకు ఏదైనా సమస్య వస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలన్నారు.వాహనాల మెకానిజంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలీస్‌హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న మోటార్ వాహనాల మెకానిజంపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీసు మోటార్ వాహన డ్రైవర్లు, పోలీస్‌కంట్రోల్‌రూమ్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్

- ఎస్ఐ కృష్ణంరాజు



నవ తెలంగాణ - ఊట్కూర్

జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. నెంబర్ ప్లేట్లు లేని వాహనాల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ కృష్ణంరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఉట్కూర్ చెక్ పోస్ట్ సమీపంలో ని అయ్యప్ప స్వామి దేవాలయం ప్రధాన రహదారిపై ఎస్సై ఆధ్వర్యంలో నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు, ఆర్సి,లైసెన్స్, పెండింగ్ చాలాన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర వాటి పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను, సరైన పత్రాలు లేని వాహనాలు కార్ల అద్దాలపై బ్లాక్ ఫిలిం ఉన్న వాటి పై జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. సెప్టెంబర్ 1 నుంచి మండల పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపె వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసు కోవడం జరుగుతుందని, వాహనాలకు హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లను, ప్రభు త్వం సూచించిన నెంబర్ ప్లేట్లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు . చాలా మంది దొంగతనాలు, దోపిడీలు చేయడానికి నెంబర్ ప్లేట్ లేని వాహ నాలను ఉపయోగిస్తున్నారని, అలాంటి వాహనాలను ఎవరు ఉపయో గించ రాదని, నెంబర్ ప్లేట్లను ఇష్టమొచ్చినట్లు రాసుకోవడం, అనవసర రాతలు రాయ రాదని, నెంబర్లు కనిపించకుండా చేస్తున్నారని, ఇలాంటి వాటిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వాహన దారులు ప్రతి ఒక్కరూ వాహనాలకు నెంబర్ ప్లేట్స్ తప్పనిసరిగా తీసుకో వా లని, అదేవిధంగా వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిం చాలని వాహనాల డాక్యుమెంట్స్ ఆర్సి, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండా లన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు భద్రతా నియమాలు పాటించా లన్నారు. వాహనాలను మితిమీరిన వేగంతో నడపారాదని, మద్యం తాగి వాహనాలు నడపడరాదని అన్నారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి : బీకేఎస్



నవ తెలంగాణ - నారాయణపేట

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని రాష్ట్ర జోనల్ కార్యదర్శి జి. వెంకోబా డిమాండ్ చేశారు. బుధవారం బీకేఎస్ ఆధ్వర్యంలో రైతులు పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించి చలో కలెక్టరేట్ ముట్టడి నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జోనల్ కార్యదర్శి జి. వెంకోబా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. మొదట ఎలాంటి షరతులు లేకుండా రైతులు బ్యాంకులలో పాసుపుస్తకాలు పెట్టి తీసుకున్న రుణాలు అదే మాదిరిగా మాఫీ చేయాలని కోరారు. రైతులు కన్నెర చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగుతుందని అన్నారు. రైతులకు న్యాయం చేయక పోతే గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. కలెక్టరేట్ కార్యాలయం ముట్టడికి వెళ్లే సమయంలో మున్సిపల్ పార్కు దగ్గర పోలీసులు రోడ్డుకు అడ్డంగా బారికేడ్లు వేశారు. అక్కడే బీకేఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ధర్నా దగ్గరకు కలెక్టరేట్ కార్యాలయ ఏవో చేరుకున్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో ఏఓ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సాంగ్ అధ్యక్షులు కావలి వెంకటేష్, కార్యదర్శి అనంతరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప మేస్త్రి, ఉపాధ్యక్షులు శ్యాసమోల బాలప్ప, జిల్లా సహకార దర్శి ప్రతాపరెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

రుణమాఫీపై సంబురాలు

నవ తెలంగాణ - ఊట్కూర్

రైతులకు రుణమాఫీ చేయడంపట్ల మండలంలోని ఎర్గట్ పల్లి గ్రామంలోని రైతు వేదికలో రైతులు బుధవారం సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతులను రుణ విముక్తి చేయటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు.రైతుల పక్షన ప్రభుత్వం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకరికొకరు మిఠాయి తినిపించుకున్నారు.

అమ్మాయిలను వేధిస్తే చర్యలు తప్పవు : షీ టీమ్ పోలీసులు



నారాయణపేట : ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రంలోని మోడ్రన్ హైస్కూల్లో బుధవారం షీ టీమ్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు షీటీం విధులు, సైబర్ క్రైమ్‌లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీమ్ కానిస్టేబుల్ బాలరాజు, సమీన మాట్లాడుతూ అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మాట్లాడిన, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసిన అమ్మాయిలతో ఫోటోలు దిగి మోసం చేసిన, ఎప్పుడో దిగిన ఫోటోలను మార్ఫింగ్ చేసి వేరే వ్యక్తులకు షేర్ చేస్తానని బ్లాక్ మెయిల్ చేసినా.. ఇబ్బందులకు గురి చేసిన.. అమ్మాయిల వెంట పడిన, వేధింపులకు గురిచేసిన వెంటనే షీ టీం నెంబర్ 8712670398 కాల్ చేయాలని అన్నారు. మీ పేరు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, అలాంటి పనులు చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సైబర్ మోసాలకు గురైన బాధితులు డబ్బు రూపకంగా నష్టపోయిన వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి ఇరుగుపొరుగు వారికి సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, భరోసా సెంటర్ టీం సభ్యులు దేవి, రాధిక, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి : పోలీసులు

నవతెలంగాణ - నారాయణపేట

యువకులు, విద్యార్థులు, ప్రజలు డ్రగ్స్, మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు, గంజాయి కోకేన్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. బుధవారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు పోలీసులు విస్తృతంగా అవగాహన కార్యక్రమలు నిర్వ హించారు. తెలంగాణ ప్రభుత్వం మాదకద్రవ్యాల అక్రమ రవాణా దుర్వినియోగంపై చేస్తున్న పోరాటంలో అందరూ భాగస్వా ములు కావాలని ఎస్పీ కోరారు. మత్తు పదా ర్థాలతో జీవి తాలను చిత్తు చేసుకో వద్దని అన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత అని, యువత డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు అలవాటు పడడం వలన దైనందిన విష యాలపై దృష్టి పెట్టకుండా క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని అన్నారు. నేర ప్రవృత్తి వైపు దారి తీస్తుందన్న విషయం ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. చెడు అలవాట్లకు బానిసై యువత చెడి పోవద్దని, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండి పోలీసులతో యువకులు, పాటు ప్రతి ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేయాలన్నారు. డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే ఎలాంటి వ్యక్తుల సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత పోలీసులకు, సెల్ నం. 8712671111 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14446 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి డ్రగ్స్ ఉపయోగించే వారిపై, డ్రగ్స్ సరఫరా చేసే వారి పై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు కోస్గి సీఐ దస్రు నాయక్, నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు, మాగనూరు ఎస్సై అశోక్ బాబు, ఉట్కూర్ ఎస్సై కృష్ణంరాజు, మరికల్ ఎస్సై మురళి, పోలీసు సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూర్

యువకులు విద్యార్థులు డ్రగ్స్ , మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు, గంజాయి కోకేన్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై కృష్ణంరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఊట్కూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం మాదకద్రవ్యాల అక్రమ రవాణా అలాగే దుర్వినియోగంపై చేస్తున్న పోరాటంలో అందరూ భాగస్వాములు



కావాలని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఉత్తర్వులు మేరకు కళాశాలలో విద్యార్థులకు, ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు.మత్తుతో జీవితాలు చిత్తు చేసుకోవద్దని, మాదకద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యతని, యువత డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు అలవాటు పడడం వలన దైనందిన విషయాలపై దృష్టి పెట్టకుండా క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని పేర్కొన్నారు నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం ప్రతి ఒక్కరు గమని ంచాలని తెలిపారు. తద్వారా కుటుంబసభ్యుల సంబంధాలు దూరమవుతాయని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై యువత చెడిపోవద్దని, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులు సంపూర్ణ అవగా హన కలిగి ఉండా లన్నారు పోలీసులతోపాటు ప్రతి ఒక్కరూ... యువకులు డ్రగ్స్ బారిన పడ కుండా కృషి చేయాలని డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే ఎలాంటి వ్యక్తుల సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత పోలీసులకు, సెల్ నెంబర్. 8712671111 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14446 కి సమాచారం తెలియజేయాలని సూచించారు. ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి డ్రగ్స్ ఉపయోగించే వారిపై, డ్రగ్స్ సరఫరా చేసే వారి పై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు,యువత పాల్గొన్నారు.

నేటి ధర్నాను విజయవంతం చేయండి

- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కే.కాశీనాథ్



నవతెలంగాణ - నారాయణపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీల అమలుకై ఆగస్టు 22న (గురువారం) హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని బుధవారం సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కే. కాశీనాథ్ అన్నారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారంటీల హామీతో అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నదని, ఇదివరకు ఇండ్లులేని నిరుపేదలకు ఇంటి స్థలం, నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని, స్థలం ఉన్న నిరుపేదలకు ఇల్లు కట్టిస్తాము, కట్టడానికి రూ. 5 లక్షలు ఇస్తాం అని హామీని ఇచ్చి మాట నిలబెట్టుకోలేదని, తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డు లేక ప్రజలు అనేక అవస్థలకు, ఇబ్బందులకు గురవుతు న్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు మంజూరు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని, ప్రజ పాలన కింద అప్లై చేసిన దరఖాస్తులను విచారణ చేయకపోవడం దారుణం అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 15 లక్షల మంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, అదేబాటలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని అన్నారు. వెంటనే అర్హులైన ప్రతి బీదవారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, నిరుద్యోగ సమస్య పరిష్కరించలేదని, గృహజ్యోతి పథకం సంపూర్ణంగా అమలు కావడం లేదని, పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, జాబ్ క్యాలెండర్ ప్రకటించి తక్షణమే ఉద్యోగం నోటిఫికేషన్ వేయాలని తదితర డిమాండ్లతో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ,రైతులు, కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- సీనియర్ సివిల్ జడ్జీ కం సెక్రటరీ జీ. శ్రీనివాస్

నవతెలంగాణ - నారాయణపేట

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జీ కం సెక్రటరీ జీ. శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కం లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నారాయణపేట మండలంలోని సింగారం గ్రామంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జీ కం సెక్రెటరీ మాట్లాడుతూ ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవంపై మన చరిత్రలో వృద్ధులు మన కుటుంబాలకు, దేశం కోసం చాలా సాధించారని తెలిపారు. ఏపీపీ సురేష్, అసిస్టెంట్ ఎల్ఈడీసీ. నాగేశ్వరి మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానులేనని అన్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం జరిపి వారికి గౌరవం ఇవ్వాలన్నారు. సమాజానికి వయోవృద్ధులు చేసిన సేవల పట్ల చర్చించుకోవాలన్నారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండేవని, అప్పుడు ఒకరికొకరూ సహాయం చేసుకునేవారని, ఇప్పుడు ఆ వయోవృద్ధులను చూసుకోవాలంటూ కుటుంబంలో సమస్యలు, గొడవలు వల్ల చూసుకోలేక పోతున్నారని అన్నారు. ఏవైనా కుటుంబంలో సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు ఫోన్ చేయడం వలన సమస్య పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,ఎస్సై వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ ఆంజనేయులు, హాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని ధర్నా



నవతెలంగాణ - మక్తల్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ పథకం పట్టా పుస్తకం కలిగిన రైతులందరికీ అమలు చేయాలని అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం ఆధ్వర్యంలో ఎస్ బీ ఐ మక్తల్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐపీకేఎస్ నాయకులు గోపాల అధ్యక్షత వహించగా ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు, సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ జిల్లా నాయకుల ఎస్ కిరణ్, ఐ ఎఫ్ టీ యూ జిల్లా ఉపాధ్యక్షులు ఏజీ భుట్టో, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్‌లు మద్దతు తెలిపి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని చేపడతామని హామీ ఇచ్చి ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల రుణమాఫీని మూడు విడతలగా చేపట్టిందన్నారు. మొదటి విడతలో లిస్టులలో పేర్లు వచ్చిన రైతుల బ్యాంకు ఖాతాల్లో నేటికీ డబ్బులు జమ కావడం లేదని అన్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులు పంటలు పండించుకునే టైంలో బ్యాంకుల చుట్టూ తిరుగుతూ అటు పంటలు నాశనం చేసుకునే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని ధ్వజమెత్తారు. పట్టా దారు పాసుపుస్తకం ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీని వర్తింపజేయాలన్నారు. రేషన్ కార్డు కుటుంబ నిర్ధారణను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల పైగా ఉన్న రుణాన్ని రెండు లక్షల వరకు మాఫీ చేసి మిగతా డబ్బులు రైతులతో కట్టించుకునే విధంగా జీవో తీసుకురావాలని కోరారు. రుణమాఫీ కావడానికి ప్రభుత్వం, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఆన్‌లైన్ తప్పుల పేరుతో, బ్యాంక్ ఖాతాలు ఆగిపోయాయనే నెపంతో నారాయణపేట జిల్లాలో పదివేల ఖాతాల్లో రుణమాఫీ పైకం జమ కాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు సంజీవ, బాలకృష్ణ, శివ, అమ్రేష్, పోగుల మల్లప్ప, అశోక్ ఆశప్ప, ఎల్లమ్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థినుల ఎంపిక



నవతెలంగాణ - నర్వ

సెప్టెంబర్13 నుంచి15 వరకు నిజామాబాద్ లో జరుగు రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా మహిళా పోటీలలో పాల్గొనేందుకు నర్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని జీహెచ్ఎం రామకృష్ణ, పీడీ స్వరూప తెలిపారు. ఈ క్రీడలను తెలంగాణ రాష్ట్ర సైకలింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పీ.మల్లారెడ్డి, బీ.విజయకాంతరావు ఆదేశాల మేరకు.. ఈ నెల 5న నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. నర్వ మండల స్థాయి 2 కి.మీ రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలలో నర్వ ఉన్నత పాఠశాల బాలికలు ఆర్.అశ్విని (8.వ తరగతి),కే.శిరీష (10. వ.తరగతి) సైకిలింగ్ పోటీలలో అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి, రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా సౌత్ జోన్ రోడ్డు స్పీడ్ సైక్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు నారాయణపేట జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటీ బీ.గోపాలం తెలిపినట్లు నర్వ పాఠశాల జీ హెచ్ఎం. రామకృష్ణ, పిడి స్వరూప తెలిపారు. రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన అశ్విని, శిరీషను పాఠశాలలో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర స్థాయిలో ఇండియా సైక్లింగ్ పోటీలకు ఎంపికైన బాలికలు వచ్చే నెల 13 నుంచి15 వరకు నిజామాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా మహిళా పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల జీహెచ్ఎం మాట్లాడుతూ మొదటిసారి తమ పాఠశాల నుంచి సైక్లింగ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని, రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన బాలికలను, అందుకు కృషి చేసిన పీ.డీ స్వరూపను జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం,పాఠశాల జిహెచ్ఎం రామకృష్ణ,ఉపాధ్యాయ బృందము,గ్రామ ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తోటి విద్యార్థినులు అభినందించారు.

పూజారి చక్రపాణిని కఠినంగా శిక్షించాలి : డీబీఎఫ్

నవ తెలంగాణ - క్రిష్ణా

యాదవేంద్ర స్వామి దేవాలయంలో దళిత జంట వివాహన్ని అడ్డుకొని కుల వివక్షత చూయించిన ఆలయ పూజారి, ప్రభుత్వ ఉద్యోగి చక్రపాణిని కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పీ శంకర్, రాష్ట్ర కార్యదర్శి పులి కల్పనలు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ముడుమాల్ గ్రామంలో దళిత జంట ఓబులేష్,పద్మల నూతన దంపతులను గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులను కలిసి సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముడుమాల్ గ్రామంలోని యాదవేంద్ర స్వామి ఆలయంలో గ్రామస్తులందరు పెండ్లి శుభ కార్యాలు జరుపుకొవడం అనవాయితీగా వస్తుందన్నారు. ఈ నెల 18న (ఆదివారం) ఓబులేష్ వివాహం జరుపుటకు పంతుళ్లను కార్డు ఇచ్చి ఆహ్వానించగా గుడిలో దళితుల పెండ్లిలకు అనుమతి ఇవ్వవద్దని మంత్రాలయ పీఠాధిపతులు చెప్పారని తప్పుడు సమాచారం ఇచ్చి దళిత జంట పెండ్లిని అడ్డుకున్నారన్నారు. దేవాలయం గెట్ కు తాళం వేసి పెండ్లి గుడి మెట్ల వద్ద చేసుకొమ్మని అవమానించినట్లు పేర్కొన్నారు. తప్పనిసరి పరిస్థితులలో గుడి బయటె పెండ్లి చెసుకున్నారన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు.. కృష్ణ పోలీసులు చక్రపాణపై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసినందున తక్షణమే అరెస్టు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం డీబీఎఫ్ బృందం స్వామివారి గుడిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ నాయకుడు పులి నవీన్, గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు డీ. మారెప్ప, నాగప్ప, మాహదేవ్, కృష్ణయ్య తిమ్మప్ప రాము తదితరులు పాల్గొన్నారు.






చక్రపాణిని ఉద్యోగం నుంచి తొలగించాలి..

దళితుల పెళ్లిని ఉద్దేశపూర్వకంగా గుడి బయట జరుపుకోవాలని ఆదేశించి, అవమానించిన చక్రపాణిని వెంటనే ఉద్యోగం నుంచి తొలగించి అరెస్టు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి తహసీల్దార్ దయాకర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చక్రపాణి పై చట్టపరమైన చర్యలతో పాటు వెంటనే అరెస్టు చేసి, ఉద్యోగం నుంచి తొలగించాలని చేశారు. చక్రపాణి గుడి పూజారిగా ఉంటూ ప్రభుత్వ ఉద్యోగంలో పనిచేస్తూ ప్రజల మధ్య కులాల పేరుతో గ్రామాల్లో వైరుధ్యాలు సృష్టించి అలాజడలు రేకెత్తించే ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఇందుకు స్పందించిన తహసీల్దార్ ఈ ఘటనపై పై అధికారులకు విషయాన్ని తెలియజేస్తామని, ఈ ఘటనకు సంబంధించిన వ్యక్తి పై చర్యలు ఉంటాయని అన్నారు. తదనంతరం ఎంపీడీవో జానయ్యకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ముడుమల్ గ్రామస్తులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య



ఫైల్ ఫోటో

నవ తెలంగాణ - ఊట్కూర్

అనారోగ్య సమస్యలతో ఓ యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని అవుసలోని పల్లి గ్రామంలో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని అవుసలోని పల్లి గ్రామానికి చెందిన గోపాల్ (28) అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి చూడగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని అవుసలోనిపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమి కోన్నత పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన పీ. చంద్రశేఖర్ రెడ్డి బుధవారం పాఠశాల ఉపాధ్యాయుల బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు , గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాఠశాలకు చేసిన సేవలను గుర్తు చేసు కుంటూ ప్రశంసించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ, భాస్కర్, స్వరూప , ఖాసీం , పాఠశాల కమిటీ సభ్యులు, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్య కర్తలు , గ్రామస్తులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
గురువారం | ఆగస్టు 22, 2024 | www.navatelangana.com

పూర్తిస్థాయిలో ..
రుణమాఫీని అమలు చేయాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జీకే ఈదన్న



నవతెలంగాణ - అలంపూర్

రెండు లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జీకే ఈదన్న డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రెండు లక్షల రూపాయల రుణమాఫీ హామీని పూర్తిస్థాయిలో వర్తింపజేయాలని అలంపూర్ మండల పరిధిలోని లింగనవాయి గ్రామంలో కెనరా బ్యాంకు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ందరికీ రుణమాఫీ చేశామని చెబుతున్నా ఇప్పటివరకు కేవలం రూ. 18 వేల కోట్ల రూపాయల లోపు మాత్రమే 22 లక్షల మందికి రుణమాఫీ జరిగిందని, ఇంకా అధికారిక లెక్కల ప్రకారం సగానికి పైగా రైతులు రుణ మాఫీకి నోచుకోవడం లేదని అన్నారు. రేషన్ కార్డులు అందించకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, చనిపోయిన రైతులకు, రెండు లక్షలకు పైగా ఉన్న రైతులకు నగదును ఏ విధంగా చెల్లిస్తారనే స్పష్టమైన హామీ ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు.రెండు లక్షల కన్నా పైగా ఉన్న రుణాలను చెల్లించమని ప్రభుత్వం చెబుతోంది కానీరైతుల ఖాతాలో ఎప్పుడు రుణమాఫీని జమ చేస్తారో ప్రభుత్వం కానీ, అధికారులు కానీ ప్రభుత్వం సరైన నిర్ణయాన్ని ప్రకటించలేదని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే రెండు లక్షల రూపాయలు రైతుల ఖాతాలో జమచేసి పూర్తిస్థాయిలో రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని బ్యాంకు అధికారి సోమన్నకు అందజేశారు. అనంతరం బ్యాంకు అధికారి మాట్లాడుతూ రుణమాఫీలో రైతులే ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎల్ నాగరాజు, చైతన్య, భూషన్న రాజారెడ్డి , నాగన్న, హనుమంత తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే విషజ్వరాలు ధరి చేరవని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజలకు వివరించారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బీ ఎం సంతోష్ ఆదేశాలతో డీపీఆర్ఓ రఫీయుద్దీన్ ఆధ్వర్యంలో బుధవారం కేటీదొడ్డి మండలంలోని శివరంగాపురం గ్రామంలో ప్రజలకు అక్షరాస్యత పరిసరాల పరిశుభ్రత బాల్య వివాహాల నిర్మూలన తదితర అంశాలపై పాటలు పాడుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి వ్యాధులు దరిచేరవని పాటల రూపంలో అవగాహన కల్పించారు. పొలాలలో బాల కార్మి కులు పనిచేయకుండా చూడాలని, బడీడు పిల్లలను బడిలో చేర్పించాలనితల్లిదండ్రులకు సూచి ంచారు. పచ్చదనం కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన విస్తరింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కేశవులు, ప్రసాద్, రమాదేవి, స్వామి,భూపతి, రాహుల్, కృష్ణ, హజ్రత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదపుటంచున ' చిన్నోనిపల్లి '


- ఆందోళనలో గ్రామస్తులు
- అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలి



నవతెలంగాణ - గట్టు

గ్రామంలోకి వరద నీరు వచ్చి ఎప్పుడు మునిగిపోతుందోనని భయ ఆందోళనలో బిక్కుబిక్కుమంటూ జీవనం కొనసాగిసున్నట్లు చిన్నోనిపల్లి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం, జోగులాంబ గద్వాల జిల్లా , గట్టు మండలంలోని చిన్నోనిపల్లి గ్రామంలో నెలకొన్న పరిస్థితి ఎవరికి చెప్పుకోవాలో తెలియని లోలోపల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎవరికి విన్నవించిన తమ సమస్యలను తీర్చలేని స్థితిలో తమగ్రామం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి భారీగా వరద వచ్చి చిన్నవాగు, పెద్ద వాగు నీరు వచ్చి చేరడంతో ఇప్పటికీ వాగులు వంకలు పొంగిపొర్లుతుండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీ ఆర్ ఎస్ పార్టీ అన్యాయం చేసింది ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం రైతులకు న్యాయం చేస్తుం దని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, నాయ కులు, ప్రజాప్రతినిధులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నారు. రిజ ర్వాయర్ ముంపునకు త్యాగం చేసిన రైతుల పై దయ ఉంచి న్యాయం చేయా లని గ్రామస్తులు కోరుతున్నారు.

వాకింగ్ స్టిక్స్ పంపిణీ



నవతెలంగాణ - గట్టు

ప్రపంచసీనియర్ సిటిజన్స్‌డేను పురస్క రించుకొని బుధవారం మండలంలోని ఆలూరు సబ్ సెంటర్‌లో ఎస్‌బీఐ ఫౌండేషన్, భవిష్య భారత్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో 30కి పైగా వాకింగ్ స్టిక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమస్త భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ సమన్వయ కర్త డా.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడాపోటీలు..

మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలు, యూపీఎస్ పాఠశాలలో స్కూల్ గేమ్స్ అండర్ - 14 , అండర్ -17 బాల బాలికలకు వాలీబాల్ , కబడ్డీ పోటీలను ఈ నెల 24న జిల్లా పరిషత్ పాఠశాల మాచర్లలో నిర్వహిస్తున్నట్లు పాఠశాల జీహెచ్ఎం వెంకటేశ్వర్లు , ఎంఈఓ నరసింహులు, ఎస్ జీ ఎఫ్ సెక్రెటరీ జితేందర్ , కన్వీనర్ నిర్మల దేవి తెలిపారు. మండలంలోని పాఠశాలలు వారి పీడీ లేదా పీటీలను ప్రతిజ్ఞలో ముగ్గురు విద్యార్థులు చొప్పున ఉదయం 9 గంటలకల్లా రిపోర్ట్ చేయాలని వారు తెలిపారు.

రేపు జాబ్‌మేళా

జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు హైదరాబాద్, గద్వాలలోని వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించేందుకు శుక్రవారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23వ తేదీన ఉదయం 11 గంటలకు బీసీ స్టడీ సర్కిల్, గద్వాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల్లోపు వారు ఎస్.ఎస్.సీ, ఇంటర్, ఏదైనా డిగ్రీ అర్హత కలిగి ఉండాలన్నారు. ఎంపికైన వారికి శిక్షణ అనంతరం ఉపాధి కల్పిస్తూ హైదరాబాద్, కర్నూల్, గద్వాల్ జిల్లా లోని వివి ధ కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. పదో తరగతి ఆపై అర్హత గల వారికి జోషిత గ్రూప్ కంపెనీ హైదరాబాద్‌లో, పదవ తరగతి, ఇంటర్ లేదా డిగ్రీ అర్హత గల వారికి వినూత్న ఫర్టిలైజర్స్ కంపెనీ గద్వాల, కర్నూలులో ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీఐ మూడురోజులు సెలవు..

గద్వాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బీమ్‌కుమార్ వ్యక్తిగత కారణాలతోనే సెలవుపై వెళ్లినట్లు డీఎస్పీ సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెలవులో వెళ్లడానికి ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేవని, తన సోదరుడికి పెరాలసిస్ స్ట్రోక్ రావడం వల్ల కర్నూల్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. దీంతో సీఐ మూడురోజుల పాటు లీవ్‌లో ఉన్నట్లు తెలిపారు.

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలైన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో భూముల క్రమబద్ధీకరణకు చేప ట్టాల్సిన చర్యల పట్ల సంబంధిత టీం సభ్యులైన రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, మున్సిపల్ సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ మొబైల్ యాప్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించే విధంగా అందరూ యాప్‌ను వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ మార్గద ర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించుకొని, దరఖాస్తుల వివరా లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. సర్వే నెంబర్లు, ప్లాట్ అప్లికేషన్ల సంఖ్య, రోడ్డు విస్తీర్ణం, ఇనాం భూమి వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే ముందు అవి ప్రైవేట్ స్థలమా.. లేక ప్రభుత్వ స్థలమా అన్నది పక్కాగా నిర్ధారించుకోవాలని, ప్రభుత్వ భూములైతే ఎట్టి పరిస్థితిలోనూ వాటిని రెగ్యులర్ చేయకూడదని సూచించారు.ఈ విషయంలో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పాదదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. 2020 లో వచ్చిన దరఖాస్తులను మాత్రమే రెగ్యులర్ చేయాలని అందుకు అవసరమైన పత్రాలను సరిచూసుకోవాలని అన్నారు. టీం సభ్యులందరూ సమన్వయంతో పని చేస్తూ మొదటి రోజు కనీసం 100 దరఖాస్తులను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ టీం సభ్యులకు వచ్చిన దరఖాస్తుల పరిష్కారం తెలిపే విధంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు శ్రీనివాసరావు (రెవెన్యూ) నర్సింగ్ రావు (ఎల్. బీ.) జిల్లా పంచాయతీ అధికారి శ్యామ్ సుందర్, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.



మహిళా శక్తి పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మహిళా శక్తి పథకం లక్ష్యాలను సమర్థంతంగా నిర్వహించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా శక్తీ పనుల పురోగతి పై బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శక్తి పథకం కింద జిల్లాలోని అన్ని మండలాల్లో కార్యచరణ ప్రకారం లక్ష్యాలను సాధించేలా అధికారుల మధ్య సమన్వయం అవసరమని సూచించారు. ముఖ్యంగా మైక్రో ఎంటర్ ప్రైజెస్, స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ యూనిట్లు, బ్యాక్‌యార్డు ఫౌల్ట్రీ, ఫౌల్ట్రీ మదర్ యూనిట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, మిల్క్ పార్లర్లు, తదితర విభాగాలలో నెల వారీగా యూనిట్ల గుర్తింపు, స్థాపన, టార్గెట్ల ప్రగతి పై మండలం వారీగా అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా ఎన్ని యూనిట్లు గుర్తించబడ్డాయి, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ పూర్తి చేసారు.. ఇంకా పూర్తి చేయవలసిన పనులు ఏవీ అన్న విషయాలను అడిగి, వీటి అమలులో ఉండవలసిన జాగ్రత్తలను సూచించారు. అన్ని మండలాల్లో లక్ష్యాలకు అనుగుణంగా మహిళా శక్తీ పథకాల అమలుకు సంబంధించి యూనిట్ల ఏర్పాటు, బ్యాంకు రుణాల సమీకరణ , నెలవారీ ప్రణాళిక సిద్ధం చేయాలనీ, మండలం వారీగా సాధించిన పురోగతి, అన్ని వివరాలు ఖచ్చితంగా ఉండాలని అన్నారు. అవసం మైతే క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహిస్తానని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక స్వావలంబనను సాధించ డంలో ఏపీఎంలు, డీపీఎంలు పూర్తి బాధ్యతతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆదేశించారు. అమలు విషయంలో ఏ విధమైన లోపం లేకుండా, సమర్థవంతంగా పని చేయాలని,మహిళల అభ్యున్నతికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ , డీ ఆర్ డీ ఓ నర్సింగ రావు, ఎల్ డీ ఎం అయ్యప్ప రెడ్డి, అడిషనల్ డీఆర్డీఓ నరసిం హులు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు విలాస్ రావు, రా మ్మూర్తి, ఏపీఎం లు, డీపీఎం లు, వివిధ శాఖల బ్యాం కు మేనేజర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



ప్రిన్సిపాల్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏప్రిల్ 2017 నుండి ఈ సంవత్సరం2024 జూలై 31 వరకు దాదాపు ఏడు సంవత్సరాలు ప్రిన్సిపాల్‌గా పదవీకాలం పూర్తి చేసుకుని బాలనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీపై వెళ్లిన ఎం రమేష్ లింగంను కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఘనంగా సన్మానించారు. బుధవారం ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన జీ. కృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్మీ డియట్ విద్యాధికారి ఎం హృదయరాజు పాల్గొని మాట్లాడుతూ ఏడు సంవత్సరాలలో కళాశాల అభివృద్ధికి పిన్సిపాల్ రమేష్ లింగం చేసిన సేవలను కొనియాడారు. ఆయన వృత్తి పట్ల నిబద్ధత సమయపాలన క్రమశిక్షణను నేర్చుకోవాలని సూచించారు. అదేవిధంగా కళాశాల అభివృద్ధి కోసం ఆయన ప్రభుత్వం నుంచి రూ. 12:30 లక్షల రూపాయలు మంజూరు చేయించి కళాశాలకు రంగులు వేయించడం , రూఫ్ పునరుద్ధరించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ప్రేరణ తరగతులు వీలైనప్పుడల్లా చెప్తూ వారిని భవిష్యత్తులో ఉన్నత రంగాల్లో స్థిరపడేటట్లు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా అధ్యాపకులకు, జిల్లాలోని ఇంటర్మీడియట్ విద్యలోని సభ్యులందరికీ వృత్తి పట్ల సహాయ సహకారాలు అందించడం జరిగిందని పలువురు వక్తలు కొనియాడారు. ఆయనకు ధన్యవాదములు తెలియజేస్తూ ఆయన భవిష్యత్తులో ఇంకా అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని , అదేవిధంగా నిండు ఆయుష్ ఆరోగ్యాలతో ప్రణమిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైతం ఆయన్ని ఘనంగా సన్మానించి మల్దకల్ తిమ్మప్ప స్వామి చిత్రపటంతో బహుకరించారు అదేవిధంగా కళాశాల నుంచి గులాబీ రంగు పూల రహదారి వేసి కళాశాల నుంచి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కళాశాల నుంచి బదిలీపై వెళ్లిన అధ్యాపకేతర సిబ్బంది పర్వీనా సుల్తానా , సూర్య బాబును సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామాంజనేయులు గౌడ్ , నరసింహులు, భాగ్యలక్ష్మి , గోవర్ధన్ శెట్టి , దేవసేనారెడ్డి, అధ్యాపకేతర సిబ్బంది హనుమంతు , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా వచ్చిన అధ్యాపకేతర సిబ్బందిని శాలువాలతో సన్మానించారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అనారోగ్యంతో మృతి చెందిన పోలీసు కుటుంబానికి ఎస్పీ టీ . శ్రీనివాసరావు మంగళవారం చెక్కు అందజేశారు. అనారోగ్యం కారణంగా మృతి చెందిన పోలీస్ అధికారి కుటుంబ సభ్యురాలికి ఎస్పీ టి.శ్రీనివాస రావు కార్పస్ ఫండ్ కింద రూ.49,800 చెక్‌ను, విడో పెన్షన్ కింద రూ.10వేల చెక్ ను అందజేశారు. ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ ఈ సంవత్సరం జనవరి నెలలో అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులకు కార్పస్ ఫండ్ కింద రూ.49,800 విడో పెన్షన్ కింద రూ.10వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారి కుటుంబ స్థితి గతులను, వారి పిల్లల విద్యాభ్యసన వివరాలను తెలుసుకొని మాట్లాడుతూ విధి నిర్వహణలోమృతి చెందిన పోలీస్ కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు. బాధిత కుటుంబాలకి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ అన్ని కూడా త్వరగా వచ్చేందుకు కృషిచేయాలని కార్యాలయ ఏఓని ఆదేశించారు. ఈ కార్యక్రమములో కార్యా లయ ఏ. ఓ సతీష్,హెడ్ కానిస్టేబుల్ భార్య రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



వర్గీకరణపై సుప్రీంకోర్టు పునరాలోచించాలి : బీఎస్పీ

నవతెలంగాణ - మల్దకల్

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు మరోసారి పునరాలోచించాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు నరేష్ అన్నారు. బుధవారం మల్దకల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత్ బంద్‌లో భాగంగా నిరసన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లపై ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ వర్గీకరణకు అనుకూలంగా ఉంటూ భవిష్యత్ తరాలలో ఎస్సీ,ఎస్టీ లకు రిజర్వేషన్లు లేకుండా చేసే కుట్ర పన్నుతుందని అన్నారు. ఆ పార్టీ చీఫ్ మాయావతి ఆదేశాల మేరకు.. బహుజన సమాజ్ పార్టీ నాయకులు నిరసన తెలిపినట్లు పేర్కొన్నారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉంటూ క్రిమిలేయారు విధానాన్ని అమలు చేస్తామంటూ భవిష్యత్ తరాలలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను లేకుండా చేసేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ వ్యతిరేకులని అన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలో వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చిన భారత ప్రధాని నరేంద్ర మోడీ.. మాట తప్పడం జరిగిందన్నారు. నాడు పార్లమెంటులో మెజార్టీ కలిగిన బీజేపీ ఎందుకు వర్గీకరణ చేయలేదని మండిపడ్డారు. నేడు కూడా మెజారిటీ ఉన్న బీజేపీ రాజ్యాంగాన్ని సవరించకుండా ఏలా వర్గీకరణ చేస్తామని ఎమ్మార్పీఎస్ కు వత్తాసు పలుకు తుందన్నారు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం బీజేపీ వ్యవహరిస్తుందన్నారు. ఆగస్టు ఒకటవ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగకు ఎలాంటి సంబంధం లేదన్నారు. పంజాబు ప్రభుత్వం వర్సెస్ దేవేందర్ సింగ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటాల ద్వారానే వచ్చిందని, మాదిగలను మరోసారి మందకృష్ణ మాదిగ మోసం చేస్తున్నారని అన్నారు. మాదిగ జనాభాకు అబద్దాలు చెప్పితే మంద కృష్ణను రాష్ట్రంలో ఎక్కడ తిరగనివ్వరని అన్నారు. అదేవిధంగా వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసుకోవచ్చని తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు మరోసారి తీర్పును పునరాలోచించాలని అన్నారు. వర్గీకరణ పేరుతో ఎస్సీ, ఎస్టీలను విడదీసి రాజ్యంలో బీజేపీ ఉండాలని ఆలోచిస్తుందన్నారు. బహుజన ఉద్యమాలకు ఎస్సీ ఎస్టీలే ప్రామాణికం అని, వారిని విడదీసి అధికారంలో ఉండాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయన్నారు. దేశంలో ఉద్యమాలు లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. అదేవిధంగా ఎస్సీలను వర్గీకరిస్తే ఏ , డీ లో మిగిలిపోయిన పోస్టులను బ్యాక్లాగ్ పోస్టులుగా వేయకుండా అనంతరం వచ్చే నోటిఫికేషన్లు ఓపెన్ కేటగిరీ కింద వేయడం జరుగుతుందన్నారు. దీంతో ఎస్సీలు నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. వర్గీకరణకు బహుజన సమాజ్ పార్టీ వ్యతిరేకమని భావించే మాదిగలు ఒక విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. ఎవరి జనాభా ఎంతో.. వారి వాటా అంతా అని నినాదంపై బహుజన సమాజ్ పార్టీ పనిచేస్తుందన్నారు. కేవలం విద్యా , ఉద్యోగ రంగాలలో మాత్రమే రిజర్వే షన్లు కాకుండా.. అన్ని రంగాలలో ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంతా ఉండే విధంగా పార్టీ పనిచే స్తుందన్నారు. ప్రైవేటు రంగంలో రిజర్వే షన్లు కావాలని మందకృష్ణ మా దిగ ఎందుకు పోరా టం చేయలే దన్నారు. సంపదలలో, పరిశ్రమలలో, ఓపెన్ క్యాటగిరిలలో రిజర్వేషన్ కావాలని ఎందుకు పోరాటం చేయలేదని అన్నారు. అన్ని సమస్యలకు పరిష్కారం రాజ్యాధికారం ద్వారానే సాధ్యమని చెప్పిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాటలో ఎస్సీ, ఎస్టీలు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవింద్,, రాజు, లక్కీ, కిషోర్, ప్రవీణ్, సందిప్, తదితరులు పాల్గొన్నారు.

